అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :351 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 14 -ఆగస్టు - 2025

# సోనియా గాంధీ లక్ష్యంగా
# సంచలన ఆరోపణలు..

- ఇటలీలో సోనియా గాంధీ జన్మించారు. ఆమె అసలు పేరు ఎడ్విజ్ ఆంటోనియా అల్బినా మైనో.
- 1968లో రాజీవ్‌గాంధీని ఆమె వివాహం చేసుకున్నారు. అనంతరం వారు ఇండియాకు వచ్చేశారు.



విదేశీయురాలు సోనియా గాంధీ.. భారత్ పౌరురాలిగా గుర్తింపు పొందకుండానే.. దేశంలోని ఓటర్ల జాబితాలో చోటు సంపాదించారని ఆరోపించారు. ఇటలీకి చెందిన ఆమె..

న్యూఢిల్లీ, ఆగస్ట్ 13: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటర్ల జాబితా విషయంలో ఎన్నికల సంఘం వైఖరిని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పు పడుతున్నారు. అలాంటి వేళ కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీపై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. భారతీయ పౌరసత్వం లేకుండానే ఓటర్ల జాబితాలో పేరు చేర్చారని విమర్శించారు. 1980లోనే ఆమె ఓటరు జాబితాలో చోటు సంపాదించారని వివరించారు. ఇక బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవ్యా.. తన ఎక్స్ ఖాతా వేదికగా సోనియా గాంధీ ఓటర్ల జాబితాలో పేరు పొందిన పత్రాన్ని పోస్ట్ చేశారు. 1980లో సఫ్దర్‌జంగ్ రోడ్డులోని పోలింగ్

## పౌరసత్వం తీసుకోక ముందే ఓటర్ల లిస్ట్‌లోకి సోనియా గాంధీ పేరు

### సోనియా పౌరసత్వం- బీజేపీ ఆరోపణలు

ఢిల్లీ : ఎన్నికల కమిషన్‌తో బీజేపీ గత ఎన్నికల్లో ఓట్ల చోరీకి పాల్పడిందని ఆరోపిస్తున్న కాంగ్రెస్?ను కమలం పార్టీ ప్రశ్నలు సంధించింది. ఇప్పటికే హస్తం పార్టీ ఆరోపణలను తిప్పికొట్టిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నో మోసాలకు పాల్పడిందని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో ఆమె పేరు ఉందని సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పౌరసత్వం లేని వారికి ఓటు హక్కు ఎలా కల్పించారో చెప్పాలని బీజేపీ నేత అమిత్ మాలవీయ ప్రశ్నించారు. భారత ఓటర్ల జాబితాతో సోనియా గాంధీ పేరు చేర్చి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని మాలవీయ ఆరోపించారు. భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందు ఎన్నికల జాబితాలో సోనియా గాంధీ పేరు ఉందని, మిగతా..2లో



## వాణిజ్య ఉద్రిక్తతల వేళ అమెరికాకు మోదీ!



### అమెరికా పర్యటనకు మోదీ- ట్రంప్‌తో భేటీ అయ్యే అవకాశం

ఢిల్లీ: ఒకవైపు అమెరికా - భారత్ నడుమ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. మరోవైపు పాకిస్థాన్‌కు అనుకూలంగా అమెరికా వరుస నిర్ణయాలు తీసుకుంటోంది. ఇంకొక వైపు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ అమెరికా గడ్డపై నుంచి భారత్‌కు అణు హెచ్చరికలు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబరు చివరి వారంలో అమెరికా పర్యటనకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెళ్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు మొదలైనట్లు సమాచారం. వాస్తవానికి సెప్టెంబరు 26న న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగించేందుకు మోదీ వెళ్తున్నారు. ఐరాసకు చెందిన మిగతా..2లో

## అల్పపీడనం ఎఫెక్ట్ - పలు జిల్లాల్లో దంచికొడుతున్న వానలు

### బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన
### ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు
### లోతట్టు ప్రాంత ప్రజలకు అధికారుల హెచ్చరికలు

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేల ఎకరాల్లో పొలాలు నీటమునిగాయి. పొలాలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో మిగతా..2లో



## పట్టాలపై భారీగా వర్షపు నీరు - రైళ్ల రాకపోకలపై హెచ్చరికలు జారీ

### కురుస్తున్న భారీ వర్షాలకు
### రైలు పట్టాల పైకి వచ్చి చేరుతోన్న నీరు
### అత్యవసర హెచ్చరికలు జారీ చేసిన రైల్వేశాఖ

అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు వరద నీరు రైలు పట్టాల పైకి వచ్చి చేరుతోంది. భారీ వర్షాలకు పిడుగురాళ్ల - బెల్లంకొండ మధ్య వంతెన నంబర్-59 వద్ద చేరిన నీరు ప్రమాద హెచ్చరిక మార్క్‌కు చేరుకుంది. గుంటూరు - తెనాలి మధ్య వంతెన నంబర్-14 వద్ద, వెజెండ్ల - మణిపురం మధ్య వంతెన నంబర్-14 వద్ద కూడా అదే పరిస్థితి నెలకొంది. మిగతా..2లో



## డిప్యూటీ సీఎం భట్టికి
# కేటీఆర్ సవాల్




- తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు.
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా.. ఇంకా అన్ని హామీలు అమలు చేయలేదని విమర్శించారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు..
## ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు

- ఢిల్లీ: సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ కోదండరాం,
- అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.





ఢిల్లీ: సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు ఇవాళ(బుధవారం) విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. కాసేపటి క్రితమే లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. మిగతా..2లో

## మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు
# సంచలన లేఖ

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు బుధవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని హరీష్‌రావు లేఖలో పేర్కొన్నారు.



సిద్దిపేట జిల్లా, ఆగస్టు13 : తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఇవాళ (బుధవారం) లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు హరీష్‌రావు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు హరీష్‌రావు.

### అగ్రికల్చర్ అధికారులపై హరీష్‌రావు సీరియస్...

మరోవైపు.. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు దీరిన రైతులను చూసి హరీష్‌రావు ఆగిపోయారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు.

## పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల రగడ.. వైసీపీపై ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



### ఒంటిమిట్ట, పులివెందుల ఉపఎన్నికలపై తీవ్ర దుమారం
### వైసీపీ నేతలు పోలీసులను బెదిరించారని టీడీపీ ఆరోపణ
### రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి ఫిర్యాదు చేసిన టీడీపీ బృందం
### దౌర్జన్యానికి పాల్పడ్డ వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
### జగన్ పాలనపై టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమ తీవ్ర విమర్శలు
### మూడు దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓటేశారన్న దేవినేని ఉమ

అమరావతి : పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా వైసీపీ నేతలు అప్రజాస్వామికంగా వ్యవహరించారని,

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండండి

- భారీ వర్షాలు, వరదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు.
- సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామా



మిగతాది 2లో



అమరావతి : నాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో వాగులు వంకల నుంచి వచ్చే ఆకస్మిక వరద మిగతా..2లో

## ఆక్వాకల్చర్ కమిటీ తొలి సమావేశం..
## అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు



### రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

అమరావతి: రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఇవాళ(బుధవారం) సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు.

మత్స్యరంగ అభివృద్ధికి ప్రణాళికలు..

రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించినట్లు మిగతా..2లో

## పట్టాలపై భారీగా వర్షపు నీరు - రైళ్ల రాకపోకలపై హెచ్చరికలు జారీ

దీంతో రైల్వే ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని గంటకు 30 కిమీటర్ల వేగంతో మాత్రమే వెళ్లాలని రైల్వేశాఖ తన సిబ్బందికి అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. సిబ్బంది కూడా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని, నీరు తగ్గిన తర్వాత మళ్లీ సాధారణ వేగం ప్రారంభమవుతుందని రైల్వే అధికారులు తెలిపారు. కాగా బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణితో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వేల ఎకరాల్లో పొలాలు నీటమునిగాయి. పొలాలను చూసి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గుంటూరు జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. మంచికలపూడి-కంఠంరాజు కొండూరు మధ్య వాగు ఉద్ధృతితో లారీ చిక్కుకుపోయింది. మంగళగిరిలో కురిసిన భారీ వర్షానికి టిడ్కో ఇళ్లు నీటమునిగాయి. చుట్టూ చేరిన నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి కూడలి వద్ద రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. విజయవాడలో రాత్రి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వన్‌టౌన్ పాతబస్తీ, కొత్తపేట, కేబిఎన్ కళాశాల, బెజ్జల మెడ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. నడుం లోతు నీరు కారణంగా ద్విచక్ర వాహనాల కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. విద్యాదపురం బస్టాండులోకి బాగా వర్షం నీరు వచ్చి నిలిచిపోయింది. గుణదల పెద్ద వంతెన వద్ద వరద నీరుతోపాటు బుడమేరు నీరు కూడా చేరి ప్రవహిస్తోంది. కడప జిల్లాలోని గండికోట జలాశయం నిండుకుండలా మారింది. గండికోట జలాశయానికి 12,500 క్యూసెక్కుల కృష్ణా జలాలు వస్తున్నాయి. గండికోట పూర్తిస్థాయి నీటిమట్టం 26 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20 టీఎంసీలుగా కొనసాగుతోంది. గండికోట నుంచి రెండు గేట్లు ద్వారా 7,500 క్యూసెక్కులను మైలవరం రిజర్వాయర్‌కు పంపుతున్నారు. మైలవరం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 6.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6 టీఎంసీలకు చేరింది. మైలవరం జలాశయం నుంచి పెన్నా నదికి 7,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

## పౌరసత్వం తీసుకోక ముందే ఓటర్ల లిస్ట్‌లోకి సోనియా గాంధీ పేరు

అప్పటికి ఆమె ఇటాలియన్ అని తెలిపారు. ఆ సమయంలో ఓటర్ల జాబితాలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీలతో పాటు సోనియా గాంధీ పేరు కూడా చేర్చారని చెప్పారు. ఆ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో పేరును తొలగించినట్లు పేర్కొన్నారు. ఆ తర్వాత 1983 జనవరిలో తిరిగి చేర్చారని తెలిపారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరయ్యిందని వెల్లడించారు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తించిందని ఆరోపించారు. పౌరసత్వం లేని సోనియా గాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చి ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడిందని అన్న మాలవీయ, దీనిపై కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు, భారత పౌరురాలు కావడానికి ఒక సంవత్సరం ముందు సోనియా పేరు జాబితాలో చేర్చారని మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. అయితే మాలవీయ ఆరోపణలపై కాంగ్రెస్ స్పందించింది. సోనియా గాంధీ తన పేరును ఓటరు జాబితాలో చేర్చమని అడగలేదని, అలా చేసింది తాము కాదని, అప్పటి పోల్స్ బాడీ అధికారులేనని కాంగ్రెస్ ప్రతినిధి తారిఖ్ అన్వర్ తెలిపారు. ఎన్నికల సంఘం ఒక స్వతంత్ర సంస్థ, ఒక రాజ్యాంగ సంస్థ, సొంత నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పుడు బీజేపీ నుంచి బయటకు వచ్చి పనిచేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

ప్రవాహాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దిగువన ఉన్న ప్రాంతాలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కృష్ణా నదిలో రేపటికల్లా 5 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుంచి 35 గేట్లు ఎత్తి 3.09 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. కాలువలకు 5 వేల క్యూసెక్కుల మేర నీరు విడిచిపెట్టినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ప్రకాశం బ్యారేజీకి దిగువన ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరోవైపు ఎగువన నాగార్జునసాగర్, పులిచింతల గేట్లను కూడా ఎత్తినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని తక్షణం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

వరద నీటిని సద్వినియోగం చేయండి

ఎగువ నుంచి వస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేలా రోజుకు నాలుగు టీఎంసీల చొప్పున తరలించి సోమశిల, కండలేరు ప్రాజెక్టులను నింపాలని సీఎం ఆదేశించారు. వరద నీటిని వృధాగా సముద్రంలోకి పోనీయకుండా సద్వినియోగం చేసుకునేలా సమర్థ నీటి నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మైలవరం సహా ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం బుడమేరు, వెలగలేరులకు పెద్ద ఎత్తున వస్తోందని.. ఈ నీరు కృష్ణా నదిలోకి డిశ్చార్జి చేస్తున్నట్టు తెలిపారు. బుడమేరు డైవర్షన్ ఛానల్ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు వివరించారు. వరద నిర్వహణా పనుల్లో భాగంగా రూ.40 కోట్లతో బుడమేరు- వెలగలేరు యూటీ నిర్మాణాన్ని చేపట్టేందుకు ముఖ్యమంత్రి అనుమతి మంజూరు చేశారు.

గండ్లు పడకుండా గట్లు పటిష్ట పర్చాలి

మరోవైపు భారీవర్షం కారణంగా కొండవీటి వాగు, పాల వాగులకు వస్తున్న నీటిని కృష్ణా నదిలోకి నాలుగు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షకాల సీజన్ లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలువల్లో నీటి ప్రవాహాలు సక్రమంగా వెళ్లేందుకు వీలుగా గుర్రపు డెక్క, తూడును తొలగించాలని ముఖ్యమంత్రి జలవనరులశాఖ అధికారులను ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అలాగే కాలువలు, చెరువులకు గండ్లు పడకుండా గట్లను పటిష్టం చేయాలని సీఎం సూచించారు. జిల్లాల్లో వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లు కూడా అప్రమత్తంగా ఉండి రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో భూగర్భ జలాలను రీఛార్జి చేసేలా నిర్మాణాలను చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులు ఆయా ట్రెంచ్ లను ఎక్కడెక్కడ చేపట్టాలో ప్రణాళిక చేసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ట్రెంచ్ లను తవ్వేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

## ఆక్వాకల్చర్ కమిటీ తొలి సమావేశం.. అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు

మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రొయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటుందని చెప్పుకొచ్చారు.

**సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు..**

ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. అలాగే.. చేపల ఎదుగుదలకు చికెన్ వ్యర్థాలను చేపల చెరువలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువుల యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధికి పాటుపడుతుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్, ఆగస్ట్ 13: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసిరారు.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు.. ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు

తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

## సోనియా గాంధీ లక్ష్యంగా సంచలన ఆరోపణలు..

కేంద్రానికి చెందిన ఓటర్ల జాబితాలో సోనియా పేరు ఉందని ఆయన సోదాహరణగా వివరించారు. ఈ ఓటర్ల జాబితాలో ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, సోనియా గాంధీతోపాటు మేనకా గాంధీ పేర్లు ఉన్నాయన్నారు. అయితే ఈ ఓటర్ల జాబితాలో సోనియా గాంధీ పేరు చేర్చిన సమయంలో ఆమె ఇటలీ జాతీయురాలుగానే కొనసాగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా అమిత్ మాలవ్యా గుర్తు చేశారు. సోనియా గాంధీ అసలు పేరు ఎడ్విజ్ ఆంటోనియా అల్బినా మైనో అని ఆయన పేర్కొన్నారు. 1946లో ఆమె జన్మించారని చెప్పారు. 1968లో రాజీవ్‌గాంధీని ఆమె వివాహం చేసుకుని..

# అల్పపీడనం ఎఫెక్ట్ - పలు జిల్లాల్లో దంచికొడుతున్న వానలు

మొదటి పేజీ తరువాయి

గుంటూరు జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. మంచికలపూడి-కంఠంరాజు కొండూరు మధ్య వాగు ఉద్ధృతితో లారీ చిక్కుకుపోయింది. మంగళగిరిలో కురిసిన భారీ వర్షానికి టిడ్కో ఇళ్లు నీటమునిగాయి. చుట్టూ చేరిన నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి కూడలి వద్ద రహదారిపై వరదనీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. తుళ్లూరు మండలం పెదపరిమి వద్ద కోటేళ్లవాగు పొంగి ప్రవహిస్తోంది. పెదపరిమి-తుళ్లూరు మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లాం వద్ద కొండవీటి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటూరు-తాడికొండ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దుగ్గిరాల, తెనాలి, కొల్లిపర మండలాల పరిధిలో పంటపొలాల్లోకి వరదనీరు చేరింది.

అల్పపీడనం ఎఫెక్ట్ - పలు జిల్లాల్లో దంచికొడుతున్న వానలు

భారీ వర్షాలు కురిసే అవకాశం : రాత్రంతా ఎడతెరిపి లేకుండా వాన కురవడంతో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం తడిసి ముద్దయింది. దాచేపల్లి, మాచవరం మండలాల్లో వాన ప్రభావం ఎక్కువగా ఉందిరోడ్లన్నీ జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దాచేపల్లి నుంచి మాదినపాడు, అగ్రహారం కొత్తూరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. శంకరాపురం, బట్రుపాలెం, కాట్రపాడు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చర్లగుడిపాడు వద్ద నల్లవాగు ఉద్ధృతికి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. వచ్చే 2 రోజుల్లో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. జూలకల్లులోని అండర్ బ్రిడ్జి వద్ద వరద ఉద్ధృతితో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. మాచవరం మండలంలోనూ వర్షం బీభత్సం సృష్టించింది. పొలాలను వరద నీరు ముంచెత్తింది. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నాగేశ్వరంపురం తండా వద్ద పీలేరు వాగు ఉద్ధృతికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలదిగ్బంధంలో లోతట్టు



ప్రాంతాలు : విజయవాడలో రాత్రి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వర్ష ప్రభావంతో రెండు చోట్ల ఇద్దరు మృతి చెందారు. రాత్రిపూట వర్షం కురవడంతో సరిగా కనిపించక కొత్తపేట కోమలవిలాస్ సెంటర్‌లో నిర్మాణం కోసం తీసిన గుంతలో టీడీపీ నాయకుడు మధు పడిపోయారు. కేకలు వేయడంతో గమనించిన స్థానికులు అతడిని బయటకు లాగారు. మధును ఇంటికి తరలించిన తర్వాత వాంతులు కావడంతో ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మధు మృతి చెందారు. వర్షాలకు లయోలా కాలేజ్ దగ్గర మురుగుకాలువలో పడి మరో వ్యక్తి మృతి చెందాడు. వన్‌టౌన్ పాతబస్తీ, కొత్తపేట, కేబిఎన్ కళాశాల, బెజ్జల మెడ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి. నడుం లోతు నీరు కారణంగా ద్విచక్ర వాహనాల కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. విద్యాదపురం బస్టాండులోకి బాగా వర్షం నీరు వచ్చి నిలిచిపోయింది. గుణదల పెద్ద వంతెన వద్ద వరద నీరుతోపాటు బుడమేరు నీరు కూడా చేరి ప్రవహిస్తోంది. నిండుకుండలా జలాశయాలు : కడప జిల్లాలోని గండికోట జలాశయం నిండుకుండలా మారింది. గండికోట జలాశయానికి 12,500 క్యూసెక్కుల కృష్ణా జలాలు వస్తున్నాయి. గండికోట పూర్తిస్థాయి నీటిమట్టం 26 టీఎంసీలు కాగా ప్రస్తుతం 20 టీఎంసీలుగా కొనసాగుతోంది. గండికోట నుంచి రెండు గేట్లు ద్వారా 7,500 క్యూసెక్కులను మైలవరం రిజర్వాయర్‌కు పంపుతున్నారు. మైలవరం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 6.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6 టీఎంసీలకు చేరింది. మైలవరం జలాశయం నుంచి పెన్నా నదికి 7,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు పెద్దముడియం మండలంలో కుందూనది వంతెనపై 2 అడుగుల వరద ప్రవహిస్తోంది. కుందూనది ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నెమళ్లదిన్నె వద్ద నీటిలోకి దిగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు నీటి వనరులు జలకళ సంతరించుకున్నాయి. జలాశయాలు నిండుకుండలా మారాయి. ప్రాజెక్టులకు వరద ప్రవాహం పెరగడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌కి వరద కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజ్ ఇన్‌ఫ్లో 2లక్షల77వేల688 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ 40 గేట్లను 7 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. మరో 30 గేట్లను 6 అడుగుల మేర ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజ్ ఔట్ ఫ్లో 2లక్షల72వేల750 క్యూసెక్కులు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కాల్వలకు 4వేల938 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి : ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం ప్రాజెక్ట్‌కు భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల నుంచి శ్రీశైలానికి లక్షా 66 వేల 957 క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ 6 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్ వే నుంచి లక్షా 62 వేల 942 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 883 అడుగులుగా నమోదైంది. శ్రీశైలం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటినిల్వ 204.35 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలు, ప్రాజెక్టుల నుంచి వచ్చి చేరుతున్న వరదతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి 2లక్షల28వేల601 క్యూసెక్కుల వరద చేరుతోంది. సాగర్ ఔట్‌ఫ్లో 2లక్షల47వేల986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 309.65 టీఎంసీలు. తుంగభద్ర జలాశయానికి ఇన్ ఫ్లో తగ్గింది. ప్రస్తుతం 19 వేల 600 క్యూసెక్కులు మాత్రం వస్తోంది. ఇన్ ఫ్లో కు తగినట్టుగా జలాశయం రెండు గేట్లు ద్వారా దిగువకు తుంగభద్ర నదిలోకి 8000 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. హెచ్చెల్సీ, ఎల్ఎల్సీ, రాయచూరు, బసవ కాలువలకు డ్యాం నుంచి 9600 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయం గేట్లు బలహీనపడటంతో ఈసారి సీజన్ లో డ్యాంలో 20 టీఎంసీలు తక్కువగా నిల్వచేయాలని టీబీ బోర్డు నిర్ణయించింది. దీంతో 80 టీఎంసీలు మాత్రమే నిల్వచేశారు.

# వాణిజ్య ఉద్రిక్తతల వేళ అమెరికాకు మోదీ!

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రతిష్ఠాత్మక సమావేశాల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలు దేశాల ప్రభుత్వాధినేతలతో భారత ప్రధాని భేటీ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేకించి ట్రంప్ - మోదీ భేటీకి అధికారికంగా షెడ్యూల్‌ను ఫిక్స్ చేయించేందుకు భారత విదేశాంగ శాఖ కసరత్తు మొదలుపెట్టిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి.

మోదీతో భేటీకి ఆసక్తితో ట్రంప్!

డొనాల్డ్ ట్రంప్ కూడా మోదీతో భేటీకి ఆసక్తితోనే ఉన్నారని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సమావేశం ద్వారా అమెరికాతో ఏర్పడిన పొరపొచ్చాలను తొలగించుకొని, రాజీకి వచ్చే దిశగా భారత్ ప్రయత్నాలు చేసే ఛాన్స్ ఉందని పరిశీలకులు అంటున్నారు. ఒకవేళ ఈ భేటీ సవ్యంగా జరిగితే, అక్టోబరులో క్వాడ్ సదస్సు కోసం భారత్‌కు రావాల్సిందిగా ట్రంప్‌ను ప్రధాని మోదీ ఆహ్వానించే అవకాశం ఉంది. క్వాడ్ కూటమిలో అమెరికా, భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, జపాన్‌లు సభ్యదేశాలుగా ఉన్నాయి. వాస్తవానికి జూన్ నెలలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌తో పాటు భారత ప్రధాని మోదీని వైట్‌హౌస్‌కు ట్రంప్ ఆహ్వానించారు. అయితే ఆ ఆహ్వానాన్ని భారత్ తిరస్కరించింది. మునీర్‌తో కలిసి ట్రంప్‌తో భేటీ అయ్యేందుకు నో చెప్పింది. నాటి నుంచే భారత్ - అమెరికా మధ్య గ్యాప్ పెరుగుతూ వచ్చింది. చివరిసారిగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్ హౌస్ వేదికగా ట్రంప్‌తో నరేంద్రమోదీ సమావేశమయ్యారు. ఏడు నెలల గ్యాప్ తర్వాత సెప్టెంబరు చివరి వారంలో ఈ ఇద్దరూ మళ్లీ భేటీ కాబోతున్నారట!

ట్రంప్ - మోదీ భేటీ అజెండాలో ప్రధాన అంశమిదేనా?

ట్రంప్ - మోదీ భేటీకి సంబంధించిన అజెండాలో భారత్ - అమెరికా మధ్య జరగాల్సిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఉండే అవకాశం ఉంది. భారత వ్యవసాయ రంగాన్ని, డైరీ రంగాన్ని అమెరికా కంపెనీల కోసం తెరిచేందుకు భారత్ విముఖంగా ఉంది. అయితే ఆ రంగాల్లోనూ తమ కంపెనీలకు ప్రవేశాన్ని కల్పించాల్సిందే అని అమెరికా వాదిస్తోంది. ఈ విభేదాల వల్లే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల నడుమ పలు విడతలుగా చర్చలు జరిగినా, ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. దీంతో తొలుత భారతదేశానికి చెందిన వస్తు, ఉత్పత్తులపై అమెరికా 25 శాతం అదనపు దిగుమతి సుంకాన్ని విధించింది. ఆ తర్వాత కూడా ట్రేడ్ డీల్‌పై పురోగతి జరగకపోవడంతో ఈ సుంకాన్ని రెట్టింపు చేసి 50 శాతానికి చేర్చింది. ఇది ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానుంది. అంటే భారత్‌పై 50 శాతం సుంకం అమల్లోకి వచ్చిన దాదాపు నెల రోజుల తర్వాత ట్రంప్‌తో మోదీ భేటీ కాబోతున్నారు. ఈ సుంకాలను పూర్వ స్థితికి చేర్చాలని, వాణిజ్య ఒప్పందంపై చర్చలను ముందుకు తీసుకెళ్లాలని అమెరికాను భారత్ కోరే అవకాశం ఉంది.

కేంద్ర బిందువుగా రష్యా ముడి చమురు

ప్రస్తుతం భారత్‌పై అమెరికా ఆగ్రహం పెరిగేందుకు కారణమవుతున్న మరో ప్రధాన అంశం రష్యా ముడి చమురు. రష్యా నుంచి క్రూడ్ ఆయిల్‌ను కొనే అతిపెద్ద దేశంగా భారత్ ఉండటం అనేది అమెరికాను కలవరపరుస్తోంది. ముడి చమురును కొని భారత్ అందిస్తున్న నిధుల వల్లే ఉక్రెయిన్‌తో నేటికీ రష్యా యుద్ధాన్ని కొనసాగించగలుగుతోంది అనేది అగ్రరాజ్యం అభిప్రాయం. దీనిపై ట్రంప్‌కు మోదీ క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది. చౌక ధరకు లభిస్తోందనే ఏకైక కారణంతోనే రష్యా నుంచి ముడి చమురును కొంటున్నామని భారత్ మొదటినుంచీ చెబుతోంది. భారతదేశ ఇంధన భద్రత కోసమే రష్యా ముడి చమురును కొంటున్నాం తప్ప, ఉక్రెయిన్ - రష్యా యుద్ధంపై తమకు ఆసక్తి లేదని భారత్ అంటోంది. ఈ అంశాలను వివరించి భారత్‌పై ట్రంప్‌కు ఏర్పడిన దురుద్దేశాలను దూరం చేసేందుకు ప్రధానమంత్రి మోదీ ప్రయత్నించే అవకాశం ఉందని పరిశీలకులు అంటున్నారు. దీంతోపాటు ఆగస్టు 15న జరగనున్న ట్రంప్ - పుతిన్ భేటీని సైతం భారత్ నిశితంగా పరిశీలించే అవకాశం ఉంది. ఈ సమావేశంతోనైనా ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించాలని భారత్ సహా అన్ని దేశాలు కోరుకుంటున్నాయి.

# పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల రగడ.. వైసీపీపై ఎస్ఈసీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు

మొదటి పేజీ తరువాయి

విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరించి, దూషణలకు పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఆరోపించింది. ఈ మేరకు బుధవారం నాడు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ నేతృత్వంలోని బృందం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ)ను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ నేతలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. అనంతరం టీడీపీ నేతలు మీడియాతో మాట్లాడి, వైసీపీ తీరును తీవ్రంగా ఎండగట్టారు.

**ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే జగన్ ఓర్వలేరా?: వర్ల రామయ్య**

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ, "ఐదేళ్ల రాక్షస పాలనను జగన్ రెడ్డి అప్పుడే మరిచిపోయి, 15 నెలల చంద్రబాబు పాలనపై విమర్శలు చేయడం దొంగే దొంగ అన్నట్లుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్లు కూడా వేయనీయకుండా ప్రత్యర్థులపై దాడులు చేయించి, వారి ఇళ్లలో సారా సీసాలు పెట్టి అరెస్టులు చేయించిన చరిత్ర జగన్‌ది. ఇప్పుడు పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజలు మూడు దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓటు వేస్తుంటే తట్టుకోలేకపోతున్నారు. విధుల్లో ఉన్న పోలీస్ అధికారిని వ్యక్తిగతంగా దూషించడం, ఆయన శరీరాకృతిని కించపరచడం చట్టరీత్యా నేరం. పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతున్న ఎంపీ అవినాశ్ రెడ్డి, అధికారులను బెదిరిస్తున్న వైసీపీ నేతలపై ఈసీ వెంటనే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

**అసెంబ్లీకి రావడానికే జగన్‌కు భయం: దేవినేని ఉమ**

మాజీ మంత్రి దేవినేని ఉమ మాట్లాడుతూ, "గత 30 ఏళ్లుగా పులివెందుల, కడప జిల్లాల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఇప్పుడు అదే జగన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. గతంలో వేల స్థానాలను ఏకగ్రీవం చేసుకున్న చరిత్ర వారిది. ఇప్పుడు ప్రశాంతంగా ఎన్నికలు జరిగితే రీపోలింగ్ కోసం ఒత్తిడి చేస్తున్నారు. అసెంబ్లీకి రావాలంటేనే జగన్‌కు ధైర్యం చాలడం లేదు. డీఐజీ కోయ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఎన్నికలు అద్భుతంగా జరిగితే, ఆయనపై విమర్శలు చేస్తున్నారు. రేపటి ఫలితాల్లో ఓటమి ఖాయమని తెలిసే జగన్ ఈ ప్రెస్ మీట్లు పెడుతున్నారు. వివేకా హత్య కేసులో సొంత చెల్లి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని వ్యక్తి జగన్. పోలీసులపై బాడీ షేమింగ్ వ్యాఖ్యలు చేసిన వారిపై ఈసీ కఠిన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.

**అసలైన రాక్షస పాలన జగన్‌దే: పంచుమర్తి అనురాధ**

మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ, "31 క్రిమినల్ కేసుల్లో ఉన్న జగన్ రెడ్డి, 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబుపై విమర్శలు చేయడం విడ్డూరం. 'తల్లికి వందనం' పథకాన్ని విమర్శిస్తున్న మీరు, అమ్మఒడి పేరుతో ప్రజలను మోసం చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేసి, ఇప్పుడు అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటున్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లు అందించే ప్రయత్నాన్ని రాక్షస పాలన అనడం మీ అవివేకానికి నిదర్శనం" అని విమర్శించారు.

**వైసీపీ గుర్తింపు రద్దు చేయాలి: ఎమ్మెల్యే బోడె ప్రసాద్**

ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, "జగన్ వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి. అధికారం కోల్పోయినా ఆయనలో అహంకారం తగ్గలేదు. అధికారులను, ముఖ్యమంత్రిని దూషిస్తున్న ఆయన మానసిక స్థితి బాగోలేదు. ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ గుర్తింపును శాశ్వతంగా రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈసీని కలిసిన వారిలో ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోడూరు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు సంచలన లేఖ

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టామని గుర్తుచేశారు. ఏ గ్రామంలో ఎరువులు ఆ గ్రామంలోనే రైతులకు అందించామని వెల్లడించారు. గ్రామం నుంచి రైతు కాలు బయటపెట్టకుండా హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృథా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచామని తెలిపారు. నాలుగు రోజుల నుంచి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క లారీ ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు .

ఓటీపీ విధానం తీసేయాలి...

వెంటనే ఓటీపీ విధానం, ఒక బస్తా విధానాన్ని తీసేయాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. ఓటీపీ పేరిట రేవంత్ ప్రభుత్వం రైతులను వేధిస్తోందని విమర్శించారు. రైతుల అవసరాల అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మళ్లీ పాత రోజులు వచ్చాయని.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అని నిలదీశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై రూ.500 అదనపు భారం వేయడమేనని మండిపడ్డారు. నానో యూరియాతో రైతులకు ఎకరానికి రూ. 500 భారం పడుతుందని వాపోయారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తోందని ఆరోపించారు. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని విమర్శించారు హరీష్‌రావు .

బీజేపీ ఎంపీలు విఫలం...

తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీష్‌రావు ఫైర్ అయ్యారు. ఇద్దరు కేంద్రమంత్రులు తెలంగాణలో ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదని రైతుల ఉసరు ఉట్టిగా పోదని హెచ్చరించారు. 4 రోజుల నుంచి వ్యసాయ పనులు వృథా చేసుకొని రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీం రేవంత్‌రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయారు కానీ ఎరువుల కొరత ఎందుకు తీర్చలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తిట్లు ఎక్కువ.. పని తక్కువ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎరువులు ఎలా వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలో ఎందుకు రావు అని ప్రశ్నించారు. వెంటనే ఓటీపీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్క కార్మికుడు లేబర్ కార్డుపొందాలి

ఇబ్రహీంపట్నం కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రమీల.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ లేబర్ చట్టం 1996 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న పథకాల గురించి ఇబ్రహీంపట్నం కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రమీల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కార్మిక శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల అందిస్తున్న పథకాల గురించి నమోదు కార్యక్రమం చేపడుతుంది. ఇందులో భాగంగా కార్మికులకు పెళ్లి పథకం క్రింద 30,000/- రూపాయలు, ప్రసూతి పథకం క్రింద 30,000/- రూపాయలు, ప్రమాదశాత్తు మరణిస్తే 6 లక్షలు, సహజ మరణం చెందినట్లయితే 1,30,000/- భవన నిర్మాణ కార్మికులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకాలకు పేరు నమోదు చేసుకోవడానికి కార్మికులు ఆధార్ కార్డు, విద్యుత్తు బిల్లు, రేషన్ కార్డు, 110 రూపాయలు, 2 ఫోటో లు, 18 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులు అన్నారు. కార్మికులకు అవగాహన కల్పించిచడానికి లేబర్ అడ్డలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం, గ్రామాలలో వర్కర్స్ ఎక్కువగా ఉంటారో అక్కడికి మమ్మల్ని పిలుస్తుంటారు. మేము వెళ్లి కార్మిక సమస్యలపై అవగాహన కల్పిస్తాము. ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇస్రాం పథకం ద్వారా ప్రమాదానికి గురై మరణించితే ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. ఈ పథకానికి ఆన్ లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## మధు కుటుంబానికి రూ 8,000 ఆర్థిక సహాయం చేసిన

మానవ సేవే మాధవ సేవా" ప్రతినిధుల బృందం






**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శివరాంపల్లి ప్రాంతానికి చెందిన గిద్దయ్య, నాగమ్మల కుమారుడు మధు (28) నాగర్‌కర్నూల్‌లోని ఒక ఆయిల్ మిల్లులో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు మొదట హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందిన ఆయన, పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం పంజాగుట్టలోని సువిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు మధు పేద కుటుంబానికి చెందినవాడు తండ్రి అనారోగ్యంతో ఉండి పని చేయలేకపోతుండగా, తల్లి కూలి పనులు చేసి జీవనం సాగిస్తోంది. ఇప్పటికే చికిత్స కోసం కుటుంబం 40 గజాల స్థలాన్ని అమ్మి రూ.12 లక్షలు ఖర్చు చేసింది.అయితే ఇంకా రూ.70 వేల బకాయి కారణంగా చికిత్స కొనసాగించడం కష్టమైంది. ఈ విషయం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని "మానవ సేవే మాధవ సేవా" ప్రతినిధుల దృష్టికి రావడంతో,వారు బుధవారం మధు కుటుంబానికి రూ.8,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీష్, గోంత్యాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, దినేష్, మంజుల, అనిత, జి. నాగమణి, గాయత్రి, ఎం. హేమలత తమవంతు సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ, మధు చాలా చిన్న వయసులోనే ఆర్థిక ఇబ్బందులు, ప్రమాదం రెండింటినీ ఎదుర్కొంటున్నాడు సమయానికి సాయం అందితే ప్రాణం రక్షించవచ్చు. ఒక్కరి నిరుపేద ప్రాణం కాపాడితే, అది జీవితంలో గొప్ప పుణ్యం అవుతుంది అని తెలిపారు. అలాగే, మనసున్న దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సహాయం చేయదలచిన వారు 6303437575 నంబర్‌కి గూగుల్ పే / ఫోన్ పేద్వారా సొమ్మును పంపవచ్చు. మధు ప్రాణ రక్షణలో మీరు కూడా భాగస్వాములు అవ్వండి మీ సహాయం ఈ కుటుంబానికి కొత్త ఆశను ఇస్తుందని వారు అన్నారు.

## సికింద్రాబాద్ మహంకాళి జిల్లాలో తిరంగా ర్యాలీ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భాగంగా బుధవారం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భవ్యమైన తిరంగా ర్యాలీ నిర్వహించారు. అశోక్ నగర్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ, ఉత్సాహభరిత నినాదాలతో ముందుకు సాగి, లోవర్ ట్యాంక్ బండ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ హాజరై, జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ ర్యాలీలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మరియు మండల స్థాయి పదాధికారులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 150వ వార్డు కార్పొరేటర్ కొంటాం దీపిక కూడా పాల్గొని, ప్రజల్లో దేశభక్తి జ్వాలను రగిలించారు.

## ఎగిసే త్రివర్ణ పతాకాలు, దేశభక్తి రాగాలతో మార్మోగిన హెచ్ఆర్డి పాఠశాల






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉట్టిపడే ఉత్సాహంతో అలరించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్ లోని హెచ్ఆర్డి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో డైరెక్టర్ అనురాధ ప్రేరణతో ప్రతి విద్యార్థికి త్రివర్ణ పతాకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా నినాదంతో ప్రధానోపాధ్యాయరాలు మాధురి నేతృత్వంలో విద్యార్థులు ఘనమైన ర్యాలీ నిర్వహించారన్నారు. అలాగే విద్యార్థుల చేతుల్లో ఎగిసే త్రివర్ణ పతాకాలు, నినాదాలతో మర్మోగాయి. ఈ ర్యాలీ దేశభక్తి జ్వాలను ప్రతి హృదయంలో రగిలించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, దేశ సర్వాంగ అభివృద్ధికి ప్రతి పౌరుడూ తన వంతు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే దేశమంటే భూమి మాత్రమే కాదు, ఆ భూమిపై నడిచే ప్రతి హృదయం అని విద్యార్థుల ఉత్సాహం మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.

# జూబ్లీ బస్ స్టేషన్ ను మోడల్ బస్ స్టేషన్ గా తీర్చి దిద్దడమే లక్ష్యం







### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం జూబ్లీ బస్ స్టేషన్ డిపో, కంటోన్మెంట్ బస్ డిపో లలో అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిపో అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులు ,పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా బస్ స్టేషన్ లోకి వచ్చే బస్సులు మెయిన్ గేటు లో ఆపి ప్రయాణికులను దించడంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుందని, కంటోన్మెంట్ బోర్డు వారి స్థలాన్ని కొంత ఇప్పిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అధికారులు చెప్పడంతో ఎమ్మెల్యే వెంటనే కంటోన్మెంట్ సీఈఓ తో ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కంటోన్మెంట్ బోర్డు స్థలాన్ని అవసరమైతే ఆర్టీసీ వారికి నామ మాత్రపు ఫీజుతో లీజుకు ఇస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించడంతో వారు కూడా ఈ సమస్య పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పానికి మహిళా శక్తి పథకం ద్వారా కంటోన్మెంట్ నియోజకవర్గం లోని మహిళలకు బస్సులను ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నామని, అదనపు బస్సులు అవసరమైతే నా దృష్టికి తీసుకువస్తే మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి అందిస్తామని,ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కావాలన్నా నా దృష్టికి తీసుకువస్తే రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. జూబ్లీ బస్ స్టేషన్ ను మోడల్ బస్ స్టేషన్ గా తీర్చి దిద్దడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు మధుకర్ తదితరులు ఉన్నారు.

# ఆఖరి మజిలీలో అన్ని అవస్తలే



పాడే మోస్తుంటే ఆర్థింగ్ వస్తుంది

వరద కాలువ మూయడంతో శ్మశానంలోకి నీరు

శ్మశానవాటిక అభివృద్ధి చేయాలనీ పలు మార్లు

స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు వినతి పత్రాలు

పెడచేవిన పెట్టిన ప్రజాప్రతినిధులు

కనీస సౌలతులు కల్పించడంలో విఫలం

శివరాంపల్లి గ్రామస్థులకు ఆగ్రహం




**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి శివరాంపల్లి గ్రామంలో ఎవరైనా దురదృష్టవశత్తు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేపట్టేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆఖరి మజిలీలో అన్ని అవస్తలే అని వాపోతున్నారు.ఈ నేల 9 వ తేదీన అదే గ్రామానికి చెందిన పిట్టల రాములమ్మ మృతి చెందగా, సులేమాన్ చెరువు పక్కన ఉన్న శ్మశానవాటికలో దహన సంస్కారాలు చేపట్టేందుకు వెళ్లే సమయంలో రోడ్డు పై నిలిచిన వర్షపు నీటిలో నుంచే పాడే మోస్తూ వెళుతుండగా ఆర్థింగ్ షాక్ వచ్చిందని దీంతో తీవ్ర బయభ్రాంతులకు గురికావాల్సి వచ్చిందన్నారు. శ్మశాన వాటికలో కనీస సౌలతులు లేవన్నారు.వరద కాలువ మూయడంతో శ్మశానంలోకి వర్షపు నీరు వచ్చి చేరిందన్నారు.శ్మశానవాటిక అభివృద్ధి చేయాలనీ పలు మార్లు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు వినతి పత్రాలు అందించి విజ్ఞప్తి చేసిన,పెడచేవిన పెట్టారని వాపోయారు.కనీస సౌలతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని శివరాంపల్లి గ్రామస్థులకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తమ శ్మశాన వాటికను అభివృద్ధి చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే వరద కాలువను మూసిన వారిపై ఆయా శాఖల అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టి వరద కాలువను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఖమ్మం ప్రజలకు అండగా ఉంటాం మాజీ ఎంపీ నామ

కేటీఆర్ పిలుపుకు స్పందించిన - మాజీ ఎంపీ నామ

బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో ముందుండాలని మాజీ ఎంపీ నామ పిలుపు






**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్పందించాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్రాగునీరు, పాలు, ఆహారం, దుస్తులు వంటి అవసరాలు తక్షణమే అందించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. అవసరమైనచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యవసర వైద్య సహాయం, మందులు అందించాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరికీ ధైర్యం కలిగించాలి అని నామ కోరారు.

# కలశయాత్రకు స్వాగతం పలికిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు





**అక్షర విజేత ఖమ్మం:-** అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన రెజింగ్ లా రాజ్ కలశ యాత్ర రాష్ట్రాల మీదుగా నాలుగు నెలల నుండి సుదీర్ఘ యాత్రలో భాగంగా ఖమ్మం జిల్లాకు చేరుకున్న యాత్రకు నాయకన్ గూడెం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జ్ లోడంగి గోవర్ధన్ యాదవ్, ఘన స్వాగతం పలికారు. తదనంతరం భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కలశ యాత్ర లో పాల్గొన్న ప్రతి యాదవుడు అదృష్టవంతుడని, మన యాదవ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. మాజీ సైనికుల విభాగం కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ మరియు వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలో ఈ దేశంలోనైనా సైనికుడు అమరవీరుడైతే ఆయన ఆశయాల సాధన కొరకు, త్యాగాలకు గుర్తుగా ఆ దేశ ప్రభుత్వాలు ఘనంగా గుర్తుపెట్టుకుంటారని, కానీ మన దేశంలో ఆనవాళ్లు కూడా చెరిపి వేస్తున్నారని, వీటికి నిరసనగా ఏప్రిల్ 13న బీహార్ లోని పాట్నాలో ప్రారంభమైన ఈ యాత్ర నవంబర్ 18 న ఢిల్లీకి చేరుకుంటుందని, అక్కడ జంతర్ మంతర్ వద్ద కోట్లాది యాదవుల సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకన్ గూడెం, పాలేరు కూసుమంచి, జీళ్ళ చెరువు, తల్లంపాడు, పొన్నెకల్లు మీదుగా ఖమ్మం కు భారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమం జరిగింది. ఈ యాత్ర లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల పూర్తి పర్యటనలో యాదవ విజన్ సోషల్ మీడియా నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్ పాల్గొని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి విజయలక్ష్మి, తెల్లబోయిన రమణ పొదిల సతీష్, బొల్లి కొమరయ్య మొరి మేకల కోటయ్య, మేకల నాగేశ్వరరావు సత్తి వెంకన్న, బండారు ప్రభాకర్, మల్లెబోయిన శ్రీనివాస్, ఎర్రబోయిన వీరభద్రం బారి నగేష్, తుపాతి రవికుమార్ గడ్డం గంగయ్య బాలిన శ్రీశైలం, కాసాని గురవయ్య గడ్డం మురళి దాసరి వెంకన్న, భూపతి యాదవ్ మేడిద మల్లేష్, మొరిమేకల నాగేశ్వరరావు కాకర్ల రాము, చెన్ను వెంకటరమణ మన్నె కృష్ణయ్య, మేకల సైదులు వాకధాని కోటేశ్వరరావు మరియు తదితర యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వర్ష ప్రభావంతో వరదల వలన నిండిపోయిన ప్రాంతాలను సందర్శన

బెల్లంపల్లి పట్టణ వన్ టౌన్ సిఐ కోచన శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోలు శ్రీనివాస్





**అక్షర విజేత బెల్లంపల్లి :** గత రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు బెల్లంపల్లి పట్టణ హనుమాన్ బస్తీ రామ్ నగర్ మధ్యలో బ్రిడ్జి దగ్గర వరద ఉద్రితి తో మొత్తం నిండిపోయి బ్రిడ్జి పైనుండి వరద నీరు ఇండ్లలోకి రావడంతో 27 28 33 34 హనుమాన్ బస్తి 33 వ వార్డ్ రాంనగర్, ఎస్ వి శ్రీ వెంకటేశ్వర ఇందిరమ్మ ఇండ్ల కాలనీ లో జలమయమైన లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజలందరూ అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని ఇంకో రెండు మూడు రోజులు వర్షం ఉన్నందున వర్షానికి ప్రజలు ఎవరు కూడా అత్యవసరం ఉంటే తప్ప బయటికి రాకూడదని కరెంటు ఎలక్ట్రికల్ పోల్స్ ఎవరు ముట్టుకోకూడదని త బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కే శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు శ్రీనివాస్, నాంచార్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో జరిగే రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి బెల్లంపల్లి పట్టణ సమితి



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి లో భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో తెలంగాణ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల గోడప్రతులను సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించబడినది. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు సుదీర్ఘకాలంలో ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర వహించినది. ఎన్నో పోరాటాలు జరిపినది. పీడిత ప్రజల , కార్మికుల హక్కుల గురించి అనేక ఉద్యమాలు జరిపి ప్రైవేటు రంగ బ్యాంకులను జాతీయం చేసినది. ప్రజలకు జీవించే హక్కు గురించి ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చినది. ముఖ్యముగా తెలంగాణ నైజాం నవాబుకు, పెత్తందారు వ్యవస్థకు , దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, దున్నేవాడికే భూమి ఉండాలని మహోన్నతమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించి లక్షలాది ఎకరాల భూమిని ప్రజలకు పంచిపెట్టి న చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నది, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టులు నెలకొరిగినారు. ఇంతటి మహోన్నతమైన చరిత్ర కలిగిన తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ నాలుగవ రాష్ట్ర మహాసభలను మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరుపుకోవడం జరుగుతుంది. ఈ మహాసభలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయుచున్నము. ఈ కార్యక్రమంలో బి కే ఎం యు జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్క పెల్లి బాబు, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, డి హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు డి ఆర్ శ్రీధర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచం, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్, గుండా ప్రశాంత్, నాయకులు ఇనుముల రాయమల్లు, లింగంపల్లి లింగయ్య, రామగిరి వెంకటి, అవునురి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి

# ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందుల జగదీష్

### ఏకగ్రీవంగా ఎన్నికైన జగదీష్ ను అభినంధించిన రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు నరాల రుక్కారావు, రఫీ





**అక్షర విజేత ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం పౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు నరాల రుక్కారావు, రఫీ లు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిగూడెం - మారెమ్మతల్లి గుడివద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్కారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ... అసోసియేషన్ లో సీనియర్ గా నిబద్ధత కలిగి పనిచేస్తున్న ఖమ్మం జిల్లా కైకొండాయిగూడెం గ్రామానికి చెందిన యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మ్యారేజ్ బ్యూరోల మీడియేటర్ ల సమస్యల పరిష్కారం కోసం, అదేవిదంగా సంఘం బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని, ఎక్కడో ఉన్న అమ్మాయిని, మరెక్కడో ఉన్న అబ్బాయిని కలిపి వివాహం చేయడం అది ఎంతో పుణ్యకార్యమని అన్నారు. సమాజంలో 26ఏళ్లుగా అనుభవమున్న తనను అధ్యక్షునిగా, మహ్మద్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి తోడ్పడతానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, బాబు, వెంకటనారాయణ, చంద్రకళ, సంధ్యారాణి, కర్నాటి నాగమణి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి







### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### ఆగస్టు 27 నుంచి గణేష్ ఉత్సవాలు.

### విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పని సరిగా అందించాలి.

### గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.ఆర్.ఓ. పద్మశ్రీ లతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, ఆ రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందని, జియో కో-ఆర్డినేట్స్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని మాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ లు మూసి వేయాలని అన్నారు. జిల్లాలోని డి.ఎల్.పి.ఓ లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులకు వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుద్ధ్య చర్యల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు.గత ఏడాది మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన విధానం ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ వివాదం

### పరిహారం లేక భూములివ్వబోమన్న నిర్వాసితులు

### ఎస్టీ కమిషన్ ముందు బాధితుల వినతి

### నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యల భరోసా

### ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ స్పందన





**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం నగరంలోని మున్నేరు పరివాహ ప్రాంతంలో జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణం కారణంగా భూములు, ప్లాట్లు, ఇండ్లు కోల్పోయే నిర్వాసితులు తమ ఆవేదనను ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేశారు.బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మానికి వచ్చిన హుస్సేన్ నాయక్‌కు, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో కలిసి ఎన్ఎస్టీ గెస్ట్ హౌస్‌లో మున్నేరు బాధితులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ, సుమారు 50 ఎకరాల ప్రైవేటు భూములు, స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి రెవెన్యూ శాఖ గుర్తింపు పూర్తి చేసిందని, ఇందులో 250 మందికి పైగా ప్లాట్ యజమానులు, ఇళ్ల యజమానులు ప్రభావితులుగా ఉన్నారని తెలిపారు.మున్నేరు ఒడ్డున భూముల ప్రస్తుత మార్కెట్ విలువ రూ.3 కోట్ల నుండి రూ.4 కోట్ల వరకు ఉందని, ఆ మేరకు లేదా మూడింతల పరిహారంతోనే భూములు ఇవ్వగలమని స్పష్టం చేశారు. తక్కువ రేటుతో భూములు స్వాధీనం చేసుకోవడం తమ జీవనాధారంపై నేరుగా దాడి అవుతుందని, పరిహారంపై స్పష్టత లేకపోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందని వాపోయారు.ప్రజా అవసరాల పేరుతో ప్రభుత్వం బలవంతంగా భూములు తీసుకోవడాన్ని అంగీకరించబోమని, "మా కుటుంబాలను వీధిన పడేస్తారా? చావనైనా చస్తాం, కానీ పరిహారం లేక భూములివ్వం" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే హైకోర్టును ఆశ్రయిస్తామని, ఇప్పటికే కొందరు యజమానులు స్టే ఆర్డర్లు తెచ్చుకున్నారని వెల్లడించారు.వినతిపత్రాన్ని స్వీకరించిన హుస్సేన్ నాయక్, నిర్వాసితుల సమస్యలను శ్రద్ధగా విని, తగిన విధంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సన్నీ ఉదయ ప్రతాప్ , నున్న రవికుమార్, రవి రాథోడ్, మందడపు సుబ్బారావు , గల్లా సత్యనారాయణ, మంద సరస్వతి, శ్యామ్ రాథోడ్, మోహన్ రాథోడ్,శామ్ రాథోడ్ , మేకల నాగేంద్ర, తడుపునూరి రవీందర్, వీరవల్లి రాజేషు, దార్ల మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాబోయే 72 గంటలలో భారీ వర్షాలు కురుస్తాయన్న ప్రభుత్వ సూచనల సందర్భంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే 2-3 రోజుల వర్ష సూచన దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు పలు సూచనలను పాటించాలని తెలిపారు.ప్రజల భద్రతా దృష్ట్యా 24 %శ% 7 పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగిపొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దని, జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు %-% ప్రమాదానికి గురయ్యే అవకాశముందని, ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా వరద ఉధృతి తలెత్తిన సందర్భంలో పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ , మునిసిపల్, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర సమయంలో డయల్ 100 (లేదా) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ : 8712659700(లేదా) సంబంధిత పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

# రైల్వే పనుల జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

### ఎంపీ ధర్మపురి అరవింద్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణలో రైల్వే పనుల జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. కేంద్రం నిధులు ఇస్తున్నా ఇక్కడి సర్కారు మాత్రం తమ వాటా నిధులు మంజూరు చేయడం లేదని తెలిపారు. నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ జిల్లాలో కొనసాగుతున్న రైల్వే ఆర్వోబి లు, రోడ్ల విస్తరణ,కొత్త రోడ్ల నిర్మాణం నేషనల్ హై వే తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నిధుల కోసం త్వరలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ని కలుస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు చేయాల్సిన పని తాను చేయాల్సి వస్తోందని అరవింద్ పేర్కొన్నారు

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంలోని ధర్మారావుపేటగ్రామంలోశ్రావణమాసం బుధవారం పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ దేవతలకు చీర, సారె,పసుపు, కుంకుమ, పూలు, పండ్లు,డప్పు చప్పుల్లతో శివసత్తుల ఆటపాటలతో కోడి, మేక పొట్టేళ్లతో భక్తుల సందడి ఊర పోచమ్మ తల్లి బోనాల జాతర ఊరంత ఉత్సాహంతో ఉత్సవాన్ని విజయవంతంగా జరుపుకున్నామని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ పోతుల ఆగమ్మ,ఆకుల తిరుపతి, పూజారి రాజేందర్, మత్స్యశాఖ అధ్యక్షులు ఆకుల రాజన్న, గౌడ సంఘం అధ్యక్షులు నారగాని ఎల్ల స్వామి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బాపాని రాజయ్య, రజక సంఘం అధ్యక్షులు జాలియ రాజయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కడారి బాబు, కమిటీ సభ్యులు దూలం శంకర్, కటకం స్వామి, గ్రామస్తులు ఆకుల రవీందర్, బాల నర్సింగరావు ,ఆకుల దామోదర్, బాపాని సాంబయ్య ,బెనికి రాజేందర్,కేశెట్టి కుమారస్వామి, అక్క పెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ మహంకాళి జిల్లాలో తిరంగా ర్యాలీ







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భాగంగా బుధవారం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భవ్యమైన తిరంగా ర్యాలీ నిర్వహించారు. అశోక్ నగర్‌లో ప్రారంభమైన ఈ ర్యాలీ, ఉత్సాహభరిత నినాదాలతో ముందుకు సాగి, లోవర్ ట్యాంక్ బండ్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ హాజరై, జాతీయ పతాకానికి వందనం చేశారు. ఈ ర్యాలీలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మరియు మండల స్థాయి పదాధికారులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 150వ వార్డు కార్పొరేటర్ కొంటాం దీపిక కూడా పాల్గొని, ప్రజల్లో దేశభక్తి జ్వాలను రగిలించారు.

## బంగాళాఖాతంలోఅల్పపీడన ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..తాసిల్దార్ ఉషా శారద



**అక్షర విజేత ఎర్రుపాలెం :** బంగాళాఖాతం లో అల్పపీడనం ప్రభావంతో ఉత్తర తెలంగాణతో పాటు పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున ఈ మేరకు ఎర్రుపాలెం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ మన్నే ఉష శారద ముందస్తు చర్యలో భాగంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఉమ్మడి ఆదిలాబాద్ ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలకు ఎల్లో నుంచి రెడ్ ఎలార్టు హెచ్చరికలు జారీ చేసింది. ఈనెల 13,14,15,16,17 తేదీలలో ఎర్రుపాలెం మండలంలో అత్యధిక వర్షాలు కురిచే పరిస్థితులు మెండుగా ఉన్నాయని కనుక చుట్టుపక్కల ప్రాంతాలలో వరద ముంపు మండలంలోని కి ప్రవేశించే అవకాశం ఉందన్నారు.లోతట్టు గ్రామాలన్నీ జలమయం అయ్యి ముప్పు వాటిల్లె ప్రమాదాలు పొంచి ఉన్నందున జిల్లా ఉన్నతాధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు ప్రయాణాలు వాయిదాలు వేసుకొని జాగ్రత్తగా ఉండాలని, వాతావరణం నెమ్మదించే వరకు రైతులు,మహిళలు, యువకులు, కూలీలు, మత్స్యకారులు వివిధ రకాల వ్యాపారస్తులు మరి ముఖ్యంగా పనుల నిమిత్తం బయటకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత శ్రద్ధ వంచాలని, వర్షాల వల్ల ఇబ్బంది సంభవించినప్పుడు తక్షణ మే తాసిల్దార్ రెవెన్యూ శాఖ కార్యాలయానికి సమాచారం తెలియజేయాలని ఆమె బుధవారం ఓ ప్రకటనలో మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ఆరుట్లలో చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

### అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

### కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.

### మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రతీ పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆరుట్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు బొద్రమోని రజితసుధాకర్ తన ఇంటికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరుట్ల లోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు వేగంగా ఇండ్ల నిర్మాణాలు చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ కావలి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దాసరమోని రమేష్, నాయకులు మార సురేష్, అంతటి రాజు గౌడ్, తలారీ కృష్ణ, భాస్కర్, రైనా చెనమోని శంకర్, చీరాల జంగయ్య, ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థుల ప్రతిజ్ఞ

ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్







**అక్షరవిజేత,పాపన్నపేట :** యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నశాముక్తలో భాగంగా జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం మత్తుపదార్థాల నిర్మూలనపై పాపన్నపేట జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూవిద్యార్థులు చెడు వ్యవసనాల వైపు వెళ్లొద్దన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.మంచి అలవాట్లతో జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు కనిపిస్తే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు సంతోష్, పోలీసు సిబ్బంది బస్వరాజు, ప్రవీణ్, విద్యార్థులు తదితరులున్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లు అందజేసిన ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎక్కడైనా ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న మండలానికి చెందిన ఎనిమిది ఫోన్లు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు. బుధవారం పోలీసు స్టేషన్ లో ఎనిమిది మందికి ఫోన్లు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

7 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ





**అక్షర విజేత పటాన్చెరువు :** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజలతో ప్రతిజ్ఞ చేయించిన

రవాణా శాఖ అధికారులు

డిటీసి సదానందం, ఏఎస్వో హేమంత్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** మత్తు పదార్థాలకు దూరంగా ఉంటు, తమ ప్రాంతంలో ఎవరైనా మత్తు పదార్థాలను సేవించినా, విక్రయించిన, సరఫరా చేసిన ఆయా శాఖల అధికారులకు సమాచారం ఇచ్చి మత్తు రహిత సమాజం కోసం పాటు పడతామని మణికొండ రవాణా శాఖ కార్యాలయానికి తమ విధులపై వచ్చిన వినియోగదారులతో రవాణశాఖ కార్యాలయంలో డిటీసి సదానందం, ఏఎస్వో హేమంత్, పద్మ,ఎంవిఐ కృష్ణవేణి,ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోవడంతో ప్రజల ప్రాణాలు ఇబ్బందులు పడతాయని ప్రజల ప్రాణాల దృష్టిలో పెట్టుకొని వారి ప్రాణాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని క్షేమంగా తరలించే బాధ్యత మనందరి పైన ఉంది కనుక అందరూ అప్రమత్తంగా ఉంటూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలతో సమాజం పూర్తిగా చెడు మార్గాన్ని ఉపయోగిస్తుందని అందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజాన్ని మంచి మార్గం నడిపిస్తూ అందరికి ఆదర్శంగా నిలవాలని అందుకోసం అందరం దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రవాణాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గణపురంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో శ్రావణమాసం బుధవారం పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. పోచమ్మ తల్లికి మొక్కలు సమర్పించడానికి గణపురం మండల కేంద్రంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి చీర, గాజులు, పసుపు, కుంకుమలతో మొక్కులు చెల్లించారు. పోచమ్మ తల్లిబోనం డప్పుసప్పులతోకోళ్లు,మేకపోతులతో,కళ్ళు ,బెల్లం శాఖలతో శివసత్తుల ఆటపాటలతో ఘనంగా పోచమ్మ తల్లి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, చిన్న పిల్లలు,పెద్దవారు పోచమ్మ తల్లి ముందర పొర్లుదండాలు పెడుతూ పోచమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ మాపై ఉండి ఇంటిల్లి పాది సుఖసంతోషాలతోటి ఉండాలని తల్లికి మొక్కులు సమర్పించారు.

# తాతామధుసూదన్

ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు మీడియా సమావేశం







**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి. మంత్రులు నివాసం ఉండే ఏరియాలోనే దొంగలు మారణాయుధాలతో తిరుగుతున్నారు.సత్తుపల్లి, ఖమ్మంలో దొంగతనాలతో జనం భయపడుతున్నారు.ఖమ్మం జిల్లాలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు.అసాంఘిక కార్యకలాపాలకు ఈ జిల్లా అడ్డాగా మారింది.ఖమ్మం జిల్లా లో గంజాయి పై తక్షణ ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందిగంజాయి అమ్మకాలు, వాడకం విపరీతంగా పెరిగింది. గంజా మత్తులు దాడులు, ప్రతిదాడులు చేసుకుంటున్నారు.జిల్లా పోలీసు వ్యవస్థను కేవలం ముగ్గురు మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకు మాత్రమే పరిమితమైంది.నాకాబంధీ లేదు. కార్డెన్ సెర్చ్ నిర్వహించడం లేదు. సీసీ కెమెరాలు పని చేయడం లేదు.ఒక్కొక్క పోలీసు స్టేషన్ నుంచి ముప్పై నలబై లక్షలు మంత్రుల పర్యటనలకు డిజిల్ ఖర్చు అవుతోందని పోలీసులు వాపోతున్నారు.పోలీసులు, జిల్లా అధికారులు మంత్రుల సేవలో ఉండి కుటుంబాలకు కూడా దూరం అవుతున్నారు.మంత్రుల మాదిరిగానే, భార్య పిల్లలతో, కుటుంబంతో ప్రశాంతంగా గడిపే పరిస్థితి జిల్లా అధికారుల కు కూడా కల్పించడం ఉద్యోగస్థులను హీనంగా చూస్తున్నారు. అక్షర విజేత ఖమ్మం : తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. మంత్రులకు అభివృద్ధి చేతగాదని, అభివృద్ధి అనే మాట పక్కన పెడితే ప్రత్యేకించి ఈ ఖమ్మం జిల్లాలో గతంలో ఎప్పుడు లేని విధంగా శాంతి భద్రతలు ప్రమాదంలో పడి, ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు, మానాలకు భంగం కలిగే రోజులు వచ్చాయని మండిపడ్డారు. ఉద్యమాల ఖిల్లా అని చెప్పుకున్నటువంటి ఖమ్మం జిల్లాలో ఈ రోజు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. జిల్లా ముగ్గురు మంత్రులు కూడా సిగ్గుతోనే తలవంచుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజలు భయంతో జీవిస్తున్నారు. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. భార్య భర్త స్వేచ్ఛగా షాపింగ్ కి వెళ్లే పరిస్థితి లేదు, ఏ దొంగ వచ్చి మెడలో మంగళసూత్రాలు లాక్కెల్తారో అని భయం తో బిక్కుబిక్కుమంటూ ఉన్న దారుణమైన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మంత్రులుండి ఏం లాభం, ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. మొన్న సత్తుపల్లిలో సింగరేణి ఎంప్లాయిస్ క్వార్టర్స్ లో దోపిడీ, నిన్న ఖమ్మం బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ లో కూడా వారి జీవితాంతం సంపాదించుకున్నటువంటి ఆ సంపాదనని దొంగలు దోచుకుపోయారని గుర్తు చేశారు. గోపాలపురంలో గంజాయి ఆగడాలు, దాడుల పట్ల తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా మంత్రులు నివాసం ఉంటున్న కాలనీల్లోనే దొంగలు మారణాయుధాలు పట్టుకొని తిరుగుతున్న సీసీ ఫుటేజ్ వైరల్ గా మారిందని, ప్రజలంతా దొంగల స్వైర విహారాన్ని సెల్ఫోన్లలో వీక్షిస్తున్నారని తెలిపారు. దొంగతనాలే కాదు, ఈ జిల్లాలో గంజాయి వ్యాపారం అనేది మూడు పువ్వులు,ఆరుకాయలుగా వెలసిల్లుతోందని, ఖమ్మం గోపాలపురం రోడ్లమీద గంజాయి తీసుకున్న పోకిరి వెధవలు కత్తులు పట్టుకొని స్వైర విహారం చేస్తున్నారని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో ఉన్న హొటల్స్ లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయి – పేకాట, గంజాయి, మందు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ఇన్ని బార్లు, వైన్సు, రెస్టారెంట్లు ఉండగా హొటళ్లలతో తాగాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకే వాడుతూ, వారిని వారి ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తించడానికి సమయం లేని పరిస్థితి తీసుకొచ్చారని తాతా మధుసూదన్ ఘాటుగా స్పందించారు. మంత్రులు అత్యంత దారుణమైన భాషను ఉపయోగిస్తున్నారని ఉద్యోగులు వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారని, కొందరు ఉద్యోగులు, పోలీసు అధికారులు తమకు మొరపెట్టుకున్నారని తాతా మధుసూదన్ తెలిపారు. మీ హంగు ఆర్భాటాలకు ఉద్యోగస్తులని బలి చేయొద్దని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఈరోజు మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నారని, ఉద్యోగుల పట్ల పాశవికంగా వ్యవహరించవద్దని మంత్రులకు హితవు పిలికారు. కార్డన్ సెర్చ్ లు మర్చిపోయారు.ఈ జిల్లా ప్రజల యొక్క హక్కుల్ని , స్వేచ్ఛని కాపాడటం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నారు, ఈ జిల్లాలో శాంతి,భద్రతలను పరిరక్షించాలని ప్రజలకు ఒక భరోసా ఇవ్వాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లు కూడా ఇవ్వాళ సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయన్నారు. రియల్ ఎస్టేట్ పంచాయితీలు, సెటిల్మెంట్లలో కూడా కొంతమంది పోలీసు అధికారులు కూడా తలదూరుస్తున్నారు. ప్రజలు తిరగబడక ముందే వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన వాళ్లు కూడా దోపిడిలలో పాత్ర పోషిస్తున్నారు. కాబట్టి వీటి మీద తక్షణం చర్య తీసుకోవాలి. జిల్లా అధికారులు కచ్చితంగా దీని మీద స్పందించాలి ఈ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, కార్పొరేటర్ %ఁ% బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఉద్యమకారులు %ఁ% నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# థాయ్‌లాండ్‌లో చరిత్ర సృష్టించిన తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా









పట్టాయ, థాయ్‌లాండ్ ఆగస్టు 9 11 కొనసాగిన

క్రీడాపోటీల్లో పతకాల పంట

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** థాయ్‌లాండ్‌లో ఈనెల 9 నుంచి 11వ తేదీవరకు జరిగిన చరిత్ర సృష్టించిన తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా ప్రతిష్ఠాత్మక 8వ హీరోస్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో 8 పతకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచిందని బ్లాక్ బెల్ట్ 6వ డాన్, భారత్ గౌరవ రత్న సన్మాన్ అవార్డు గ్రహీత డా. అబ్దుల్లా ఫరూఖీ తెలిపారు. నిజామాబాద్‌లోని ఎన్ఆర్ఐ కాలనీ, బోధన్ రోడ్‌లో ఉన్న తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా స్థాపకుడు, డైరెక్టర్ డా. అబ్దుల్లా ఫరూఖీ తిరంగాను గర్వంగా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ థాయ్‌లాండ్‌లోని ప్రతిష్ఠాత్మక 8వ హీరోస్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025లో దేశానికి గర్వకారణంగా నిలిచిందని అన్నారు. ఆయన ప్రేరణాత్మక నాయకత్వంలో, మా యోధులు అజేయమైన నైపుణ్యం, ధైర్యం, క్రీడాస్ఫూర్తి ప్రదర్శించారని తెలిపారు. ఈ పోటీలో బంగారు పతకాలు సాధించిన వారిలో రయ్యాన్ అబ్దుల్లా ఫరూఖీ పూమ్సే, షేక్ మెహ్తాబ్ అహ్మద్ క్యూగి (ఫైటింగ్), ఇబ్రాహీం మహమ్మద్ అబ్దుల్ వాలి క్యూగి (ఫైటింగ్)., వెండి విజేతలు: మహమ్మద్ హనీఫ్ అహ్మద్ క్యూగి (ఫైటింగ్), మహమ్మద్ హనీఫ్ అహ్మద్ స్పీడ్ కిక్స్, కాంస్య విజేతలు: రయ్యాన్ అబ్దుల్లా ఫరూఖీ జంట పూమ్సే, ఇబ్రాహీం మహమ్మద్ అబ్దుల్ వాలి జంట పూమ్సే, మహమ్మద్ జైన్ క్యూగి (ఫైటింగ్)లు సాధించారని తెలిపారు. ఈ విజయం భారతదేశానికి, మా తల్లిదండ్రులకు, కష్టపడి విజయాన్ని నమ్మిన ప్రతి యువకుడికి చెందిందని డా. అబ్దుల్లా ఫరూఖీ తెలిపారు. నిజామాబాద్ నుండి ప్రపంచ వేదిక వరకు ఈ విజయం భారత్ పేరు అంతర్జాతీయ వేదికపై మరింత ఎత్తుకు తీసుకెళ్లి, భవిష్యత్ తరాన్ని మా తిరంగాను మరింత ఎగరేయడానికి ప్రేరేపిస్తుందని ఆయన అన్నారు.




# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పోచారం, పటాన్చెరు సింఫనీ కాలనీల పరిధిలో 10 కోట్ల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన





**అక్షర విజేత పటాన్చెరు :** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింఫని కాలనీలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం లో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సబ్‌స్టేషన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు పల్లెలు పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వంతో చర్చించి నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయించుకోవడం జరుగుతోందని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లతోపాటు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ట్రాన్స్కో డి ఈ భాస్కరరావు, ఏడి సంజయ్, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, బిక్షపతి, కోదూరు బిక్షపతి, బండి శంకర్, రామచందర్, దుర్గారెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

మండల నాయకులు జూపల్లి రమేష్



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, మండల నాయకులు జూపల్లి రమేష్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా కలలుగంటున్న పేట నియోజక వర్గ ప్రజలకు ఎప్పుడు రక్తం అవసరమైన పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మన నియోజకవర్గాన్ని అన్ని విధాల అన్ని రంగాల్లో అహర్నిశలు కష్టపడుతూ పేద ప్రజల కష్టాలు తీరుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న. ముఖ్య అతిథులు మన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా అశ్వారావుపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 14/08/2025 ఉదయం 11 గంటలకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు.కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు గ్రామ శాఖ అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు.ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు..ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు. నాయకులు జూపల్లి ప్రమోద్. తదితరులు పాల్గొన్నారు,

# భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన

శివరాంపల్లి వీకర్ సెక్షన్ విద్యానగర్ కాలనీ



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ డివిజన్ లోని శివరాంపల్లి వీకర్ సెక్షన్ విద్యానగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, మంచి నీరు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. కాలనీ ఏర్పాటై దశాబ్దాలు గడుస్తున్న కనీస మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మంచినీటి ఎద్దడి సమస్య ఉందని, మంచి నీటిని అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పొంగుతున్న డ్రైనేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా విద్యానగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, మంచినీరు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని జల మండలి అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పడమటి శ్రీధర్ రెడ్డి, మాదూరి ప్రభాకర్ రెడ్డి, జీవన్ దాస్, దాసరి రమేష్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి










కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రానున్న రెండు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన దృష్ట్యా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ బుధవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, జాగ్రత్తలు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, అత్యవసరం అయితేనే ప్రజలు ఇళ్ళ నుండి బయటకు రావాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు అన్ని నివాస ప్రాంతాలలో టాంటాం, మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపల్ పట్టణాలలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన సమయాలలో చేపట్టే సహాయక చర్యలపై ప్రజలకు భరోసా కల్పించేలా ఆయా వార్డులలో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాల వద్దకు ప్రజలు ఎవరూ వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చేపల వేట, ఈత కోసం చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలోకి దిగకుండా కట్టడి చేయాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు, పికెటింగ్ లను ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. ఇదివరకు వరద ప్రభావానికి గురైన ప్రాంతాలపై మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఇదివరకు ఏర్గట్ల మండలం తడ్ పాకల్ గోదావరి పరీవాహక ప్రాంతంలో పలువురు వరద ప్రవాహంలో చిక్కుకున్న సంఘటనను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, అలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాలలో పూడిక పేరుకుపోకుండా వెంటదివెంట శుభ్రం చేయించాలని, అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా జేసీబీలు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అన్ని మండలాలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, ప్రజలకు సమాచారం తెలియజేయాలన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే, తక్షణమే స్పందిస్తూ పునరుద్ధరణ చర్యలు చేపట్టేలా సిబ్బందిని క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచాలని ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ ను ఆదేశించారు. తెగిన విద్యుత్ వైర్ ల సమీపంలోకి ప్రజలు వెళ్ళకుండా చూడాలన్నారు. వరద నీటి కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లు, ఆసుపత్రులలో వైద్యులు, సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉండాలని, అవసరమైన ఔషధ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. భారీ వర్షాలు, పిడుగుపాటు వల్ల మూగజీవాలకు సైతం ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నందున, ఈ విషయం రైతులను, పశువుల పెంపకందార్లను అప్రమత్తం చేయాలని సూచించారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గేదెలను అపహరించిన గుర్తుతెలియని దుండగులు

యజమాని నిద్రిస్తున్న గదికి బయట గడి పెట్టి

దొంగలించిన దుండగులు.

గేదెల విలువ సుమారు 3 లక్షల రూపాయలు.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పోల్కంపల్లి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు గేదెలను అపహరించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామంలో 3 లక్షల విలువ చేసే రెండు గేదలను గుర్తు తెలియని దుండగులు అపహరించారు. రోజులాగే తన డైరీ ఫాం వద్ద యజమాని ఆయిలయ్య నిద్రిస్తున్నడు. డైరీ ఫాం వద్ద రూంలో రాత్రీ నిద్రిస్తున్న ఓనర్ అయిలయను బయటి నుండి డోర్ లాక్ వేసి గేదెలను అపహరించిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోల్కంపల్లి గ్రామ అనుబంధ గ్రామమైన జాజోని బావి గ్రామానికి చెందిన కసరమోని ఐలయ్య అనే రైతుకు డైరీ ఫాం 20 గేదెలు ఉన్నాయి. కాగా మంగళవారం రాత్రి రోజువారీలాగే తన డైరీ ఫార్మ్ వద్ద రూమ్‌లో నిద్రిస్తున్నాడు. కాగా ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి 12గంటల నుండి 2 గంటల సమయంలో ఆయన నిద్రిస్తున్న రూమ్ కు బయటనుండి లాక్ వేసి రెండు గేదెలను అపహరించుకుపోయారు. ఈ విషయాన్ని తెల్లవారుజామున 3.30 గంటలకు గ్రహించిన రైతు తన ఇంటికి ఫోన్ చేసి చెప్పడంతో కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకొని రూమ్ లాక్‌ను పగలగొట్టారు. దింతో బాధితుడు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి సిసి కెమరాల ద్వారా వివరాలను సేకరిస్తున్నారు.

# భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కలిసికట్టుగా పనిచేయాలి: ప్రత్యేక అధికారి నాగేష్

మండల ప్రజలకు ప్రాణ, ఆస్తి, పశు సంపద నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలి






**అక్షర విజేత బిచ్కుంద :** తెలంగాణలో మరో రెండు మూడు రోజులు తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బిచ్కుంద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల, గ్రామ స్థాయి అధికారుల అత్యవసర సమావేశం ప్రత్యేక అధికారి నాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు దృష్టిలో ఉంచుకొని చెరువులు, వాగులు, ఉధృతంగా ప్రవహించే నీటి వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు జాగ్రతలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి అందులో ఉన్న నివాసతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గ్రామ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, లైన్మెన్లు, గ్రామా కార్యాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రామంలో అందుబాటులో ఉండాలన్నారు. లోతట్టు కాజ్వేలు, ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంతెనలపై రాకపోకలు లేకుండా చూడాలన్నారు. పశువులు, గొర్రెలు, మేకల కాపరులు, జాలరులు వాగుల్లో చిక్కుకోకుండా ముందస్తు వారిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, ఆరోగ్య, రవాణా, మొదలగు శాఖల అధికారులు కలిసికట్టుగా పనిచేసి ప్రాణ, ఆస్తి, పశు సంపద నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వేణుగోపాల్, ఎస్సై మోహన్ రెడ్డి, ఎంపీడీవో గోపాలకృష్ణ, మున్సిపల్ అధికారి హయ్యుమ్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గ్రామపంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'హర్ ఘర్ తిరంగా '



100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ...

**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం,ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వర కు 100 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ అనంతరం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని, జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన వలన యువతకు విద్యార్థులకు దేశంపై భక్తి భావన కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు.స్వాతంత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘనీయమైన అభివఅద్ధిని సాధించిందని ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి,జిల్లాకార్యదర్శి రామడుగు వెంకటాచారి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి ,బోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు,గాంధీ వెంకట్ రెడ్డి లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖాసిం మల్యాల రాములు , మండల నాయకులు ఎలబొయిన, కర్ణాకర్ , ,చేలగోల వెంకటేష్ , , జాతోత్ రమేష్, ,సింగంశెట్టి మధుకర్, బనోత్ సంపత్ , వెంకటగిరి వెంకన్న, కంచు సురేందర్, జుజ్జూరు వీరభద్ర చారి, జాటోత్ గణేష్, ఇండ్ల వెంకన్న, తడిశెట్టి కరుణాకర్, గుంజ శ్రీనివాస్ రావు,బెజ్జం సురేష్, పల్సర్ రవీందర్ గౌడ్, బొల్లోజు వీరన్న చారి, కొడకండ్ల సంపత్ రెడ్డి,ఉపేందర్, డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవలు

ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చామకూర మల్లారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ, రావిర్యాల గ్రామంలో స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవత బోనాల ఉత్సవం కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,మాట్లాడుతూ, అతి పురాతన స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బోనాల ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు తాళమేళాలతో, డప్పుల వాయిద్యాలతో, పోతరాజుల వీరంగంతో, శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు.ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిన మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖకు సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి గళ్ళ రత్నం, అధ్యక్షులు జిల్లా లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ సుమన్, రవి నాయక్, సప్పిడి రాజు, వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ సామ్యూల్ రాజు పలువురు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇల్లు గృహప్రవేశం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**అక్షర విజేత యాదాద్రి :** యాదగిరిగుట్ట పట్టణంలోని బుదవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గృహప్రవేశం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గన్నీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం మాధకద్రవ్యాలు, డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేశారు. మాధకద్రవ్యాల వల్ల యువత చెడుఅలవాట్లకు దారులు పడుతున్నారని. మాధకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం గుల్లపల్లి భరత్ బంధారపు బిక్షపతి గుండు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ గురుకుల పాఠశాలలో 5 నుంచి 8వ తరగతిలో అడ్మిషన్లు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని నాగారంలో తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 5 నుంచి 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకోసం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఆసక్తిగల విద్యార్థులు చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్ .కిరణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందు వచ్చినవారికి ప్రాధాన్యత ఇవ్వడంజరుగుతుందని తెలిపారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, భోజనవసతి సదుపాయం కల్పించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే విద్యార్థులకు ఎన్ సిసిలో శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని ఆసక్తిగల విద్యార్థులు పాఠశాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# రామాలయంలో శివలింగం నవగ్రహా విగ్రహాలు ప్రతిష్టాపన






**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు.ప్రతిష్టాపన కార్యక్రమానికి మొదటి విగ్రహ దాతగా బొజ్జ మంజుల సురేందర్ టీచర్ దంపతులు ప్రతిష్టాపన కార్యక్రమానికి 20 000 ల నగదు రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది.అదేవిధంగా తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ గణపురం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో రానున్న కార్తీకమాసంలో నవగ్రహ, శివలింగ విగ్రహ ప్రతిష్టాపనకు ఒక్కొక్క విగ్రహానికి ఒక్కొక్క దాతను ఎంచుకొని వారి చేతుల మీదగా విగ్రహ ప్రతిష్టాపనను జరపాలని కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు.

# బాల్య వివాహాలపై అవగాహన





**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ ఊట్కూరు :** స్థానిక జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల్య వివాహాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే చట్టాలపై అవగాహన వాటి అమలు తీరును వివరించడం జరిగింది ఎక్కడ బాల్య వివాహం జరిగిన 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ కు సమాచారం అందించాలని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీఓ ధనుంజయ్ గౌడ్ పాల్గొని బాల కార్మిక నిర్మూలనకు కృషి చేస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో విషన్ ఎన్.జి.ఓ కో ఆర్డినేటర్ రవికుమార్ సి.ఎస్.ఎం శైలజ ఎం.ఈ.ఓ మాధవి తిరుపతయ్య ఏ.వి.ఎ నరేష్ పంచాయితీ సెక్రటరీ జెడ్పి.హెచ్.ఎస్ బాలుర ప్రధాన ఉపాధ్యాయురాలు కుసుమ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది....

# టిఎల్ఎం మేళాను ప్రారంభించిన ఎంఈఓ ప్రతాప్ రెడ్డి





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం టిఎల్ఎం మేళ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 50 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుండి సుమారు 128 ఎగ్జిబిట్లు తెచ్చారు . ఇందులో ఎంపికైన వాటిని మెదక్ జిల్లాస్థాయి ఎగ్జిబిట్ల ఎంపిక కార్యక్రమానికి తీసుకెళ్తామని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట, కుర్తివాడ,కొత్తపల్లి, కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాసరావు, రామ్ కిషన్,మహేశ్వరి, దత్తురెడ్డి, వివిధ కమిటీల ఉపాధ్యాయులు పంతులు రాజు,బాలరాజు,మంగ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ మరియు అవగాహన






**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ :** నాషా ముక్త్ భారత్ అభియాన్ 5 వ వార్షికోత్సవంలో భాగంగా జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ విద్యార్థులతో మరియు డిగ్రీ కాలేజ్ నారాయణపేట లో మాస్ ప్లేడ్జ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాలంటీర్ లక్ష్మీకాంత్ మరియు సంధ్య, మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేది మన దేశానికి పట్టిన రోగం అని, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు. యువత మీదే టార్గెట్ చేస్తున్నారని, యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీస్కొనిరావలని కోరారు.. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్ లక్ష్మీకాంత్, సంధ్య, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మెర్సీ వసంత మరియు స్టాఫ్, టీ.జి.ఎస్.డబ్ల్యూ.అర్.ఇ.ఐ.ఎస్.జె.సి (బాలికల) ప్రిన్సిపల్ యాదమ్మ, వేదమాత , శ్వేత ,శారద , సోనీ , హరిత , అలవెలు ,మరియు పిల్లలు పాల్గొన్నారు....

## ముమ్మర భారీ వర్షాలకు ప్రజలు జాగ్రత్త వహించాలి ..ఎస్సై రమేష్ కుమార్




**అక్షర విజేత ఎర్రుపాలెం :** గత రెండు రోజుల నుంచి మండలంలో కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై ఎం రమేష్ కుమార్ బుధవారం ఎర్రుపాలెం మండల ప్రజలకు తగు సూచనలు చేశారు. బుధవారం వాతావరణం పరిస్థితులను గమనించి ప్రతి ఒక్కరు భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని తమ కార్యనిర్వహణ పనులను వాయిదా వేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా తడిసిన కరెంటు స్తంభాలు, మట్టి గోడలకు దూరంగా ఉండాలని,పిల్లలు,వృద్దులు బయటకు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని, వాతావరణం చల్లగా ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. దోమల బారిన పడకుండా దోమలతెరలు వాడుకోవాలన్నారు. ఈ మూడు రోజులు వాతావరణ శాఖ సూచన మేరకు నడుచుకోవాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని ఈ సందర్భంగా ఎస్సై మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## యాదేచ్ఛాగా అక్రమ నిర్మాణం



**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ లోని గండిమైసమ్మ లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అనుమతులు ఒకలా తీసుకున్న నిర్మాణదారులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నారు. మున్సిపల్ అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. గండిమైసమ్మ లోని బావర్చి గల్లీ లో నిర్మాణ దారుడు జి ప్లస్ 4 పెంట్ హౌస్ నిర్మాణం చేపడుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది కన్నెత్తి చూడటం లేదు.నిర్మాణాలు పట్టించుకోకపోవడంతో, ఈ పరిస్థితికి టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణాలను గుర్తించి అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది,అక్రమ నిర్మాణాలపై సమాచారం ఇవ్వకపోగా కాసులకు కక్కుర్తి పడుతున్న టౌన్ ప్లానింగా..? సిబ్బంది అక్రమ నిర్మాణ దారులకు సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నా అక్రమ నిర్మాణాలపై జిల్లా అధికారులు నిఘా పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు .దుండిగల్ మున్సిపాలిటీ లో విచ్చలవిడిగా ప్రమాదకర కట్టడాల నిర్మాణం అవుతున్నా వాటిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు

## డోంగ్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని బుధవారం మండల రిపోర్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మారుతీ రావ్ ఉపాధ్యక్షులు బషీర్, జనరల్ సెక్రటరీగా మనోహర్, సెక్రటరీగా బస్వారాజ్, ట్రెజరీగా లక్ష్మణ్, అడ్వైజర్ కిరణ్, సభ్యులుగా నామేవార్ చంద్రకాంత్, జె.మాధవ్, డి.రాజును ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీని పలువురు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాదక ద్రవ్యాల( డ్రగ్స్) నిరోధక ప్రతిజ్ఞ




**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగంగా మార్కెట్ యార్డులోని దాదాపు 40 మంది హమాలీ కార్మికుల చేత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ (డ్రగ్స్) మాదక ద్రవ్యాల నిరోధ ప్రతిజ్ఞ చేయించినారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, ఎక్కడ డ్రగ్స్ సమాచారం ఉన్న పోలీసులకు తెలియజేసి సమాజాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ఝాన్సీ రాణి ఉద్బోదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డులోని హమాలీ కార్మికులతో పాటు మార్కెట్ కార్యదర్శి జన్ను యాకయ్య గారు మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.ద


## సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులకు న్యాయం చేయాలి




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్లో సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులకు రావాల్సిన కొంగ సత్యనారాయణ డిమాండ్ చేశారు. నెలసరి 26, 500 వేతనం చెల్లించాలని కోరుతూ హక్కులు, కనీస వేతనం, కాంటీన్ సదుపాయం, సంవత్సరం 30 లీవులు ఇవ్వాలని బీజేపీ నేత జీఎంకి బుధవారం వినతిపత్రం అందజేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని తొందరగా తెరిపించాలి

మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తిచేసినజువ్వడి కృష్ణారావు




**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి :** కోరుట నియోజకవర్గం మల్లాపూర్ మండలం ముత్యంపేట లో గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూసివేసిన నిజాం చక్కర కర్మాగారాన్ని తిరిగి తెరిపించాలని జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చినరాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుజువ్వడి కృష్ణారావు విజ్ఞాపన పత్రం అందజేశారు ఈ ప్రాంతంలో నీటి వసతి చెరుకు లభ్యత కూడా ఎక్కువగా ఉంటుందని కాబట్టి మిగతాప్రాంత లోని ఫ్యాక్టరీలతో కాకుండా ఈ క్రషింగ్ సీజన్లో ముత్యంపేట ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు గత ప్రభుత్వం చక్కెర కర్మాగారం పై చేసిన 180 కోట్ల రూపాయల అప్పును చెల్లించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోజువ్వడి కృష్ణారావు తో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కోరుట్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం తిరుమల గంగాధర్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మేకల నరసయ్య అంతడుపుల నర్సయ్య తెడ్డు విజయ్ తదితరులు ఉన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాని కి తుమ్మలూరు లో షార్ట్ సర్క్యూట్



కాళీ బూడిదనైనా ఇంట్లోని వస్తువులు




తేది: 13-08-2025

K. రమాదేవి

Ph:- 9553490755

**అక్షర విజేత మహేశ్వరం :** కొన్ని రోజులుగా భారీగా కురుస్తున్న వర్షాలకి తుమ్మలూర్ గ్రామంలోని ఒక ఇల్లు షార్ట్ సర్క్యూట్ కి గురైంది ఇంట్లోని అన్ని ఎలక్ట్రిక్ వస్తువులు, టీవీ, ఫ్రిడ్జ్ ఇతర ఎలక్ట్రిక్ వస్తువులు, అలాగేవ్ ప్రతిరోజు ఇంట్లో ఉపయోగించే అన్ని వస్తువులు కాలి బూడిద అయ్యాయి. ఇంటి యజమాని అక్కేరి.రమాదేవి (28) గతంలోనే భర్త మరణించటంతో రోజువారీ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుంది. గృహిణికి ఇద్దరు కూతుర్లు, పెద్ద కూతురు నిఖిత (9), రెండవ కూతురు దీక్షిత (7) లని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ జీవనం సాగిస్తుంది. గృహిణి జన్మత మూగ అవ్వడం, భర్త కూడా లేకపోవడంతో పేదరికంతో రోజు వారి కూలి పనుల ద్వారా పిల్లల్ని పోషిస్తూ ఊర్లో జీవనం కొనసాగిస్తుంది. కురుస్తున్న భారీ వర్షాలకి నిన్న సాయంత్రం తను నివాసం ఉంటున్న ఇల్లంతా షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో ఇంట్లో ఉన్న వస్తువులన్ని కాలి బూడిద అయ్యాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణానష్టం జరగలేదు.ఈ ఘటన వలన గృహిణి తన ఇంట్లో ఉన్న వంట చేసుకొని వస్తువు నుండి కట్టుకునే బట్టల వరకు ప్రతి వస్తువు కాలిపోవడంతో నిరాశ్రయులై దిక్కు తోచని స్థితిలో ఉండి ప్రభుత్వం నుండి, దాతల నుండి సహాయం కోరుతుంది.ఏడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా షార్ట్ సర్క్యూట్ ద్వారా జరిగిన ఈ ప్రమాదం గురించి రెవెన్యూ అధికారులుకి, ఎలక్ట్రిసిటీ అధికారులకి వినతిపత్రం ఇచ్చారు, సంబంధిత డిపార్ట్మెంట్ ద్వారా తగిన చర్యలు తీసుకుంటు, తక్షణ సహాయం చేయాల్సిందిగా గృహిణి అధికారులని కోరరు,

## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన గాయత్రి రవి



**అక్షరవిజేత,వనపర్తి ప్రతినిధి :** ఇన్సూరెన్స్ రంగంలోని అన్ని విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను ఈ నేల 13 నుంచి 18వ వరకు వియత్నం దేశంలో జరిగే అంతర్జాతీయ ఇన్సూరెన్స్ సదస్సుకు,వనపర్తి జిల్లా వాసి ప్రెసిడెంట్ క్లబ్ మెంబర్ గాయత్రి చిగుర్లపల్లి రవి, ఎంపికయ్యారు.ఈ విషయాన్ని డిఆర్ఎం విజయ్ చౌదరి డి.ఎస్ ఎం దిలీప్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ కిష్టయ్య, సీనియర్ బిజినెస్ మేనేజర్ వెంకట్ రావు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు,ఇన్సూరెన్స్, వల్ల కలిగే లాభాలను, ప్రజలకు వివరించినందుకు, ఈ అత్యుత్తమ సదస్సుకు ఎంపిక అయ్యారని,వియత్నం లో జరిగే అంతర్జాతీయ ఇన్సూరెన్స్ సదస్సులో ఉత్తమ ఇన్సూరెన్స్ ఏజెంట్ (డైమండ్) అవార్డు అందుకోబోతున్నారని తెలిపారు. రవిని పలువురు అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేతభిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో బిచ్కుందకు చెందిన సాయిని ప్రకాష్ కు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆర్థికంగా ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆసుపత్రికి వెళ్లిన నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిని అశోక్, సిఐటియు నాయకులు సురేష్ గౌండ, తుకారం, దశరథ్ స్వామి, ఖలీల్, గంగారాం సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## టి ఎల్ ఎం ను ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలి!

మండల విద్యాధికారి బుచ్చ నాయక్.!!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముకుల ఉన్నత పాఠశాల లో మండల స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహించారు విద్యార్థులకు సులభంగా విద్య అర్థం కావడానికి మరియు పిల్లలు ఆసక్తిగా నేర్చుకోవడానికి ఈ టి ఎల్ ఎం ఉపయోగపడుతుంద ని ఎంఈఓ బుచ్చా నాయక్ అన్నారు. ఈ టి ఎల్ ఎం ను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ప్రతి పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలు గా వేణుగోపాల్, సురేందర్, సునంద ఇందుమతి,మరియు వారి టీం సభ్యులు పాల్గొన్నారు ఈ మేళలో పాల్గొన్న పాఠశాలల నుంచి 10 ఉత్తమమైన టి.ఎల్.ఎమ్ ను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి బుచ్చా నాయక్ తెలిపారు.

## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేద్దాం

దేశభక్తిని చాటుదాం: రామకోటి రామరాజు

జాతీయ జెండాల ఆవిష్కరణ మహోత్సవం

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మనదేశం

79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రామకోటి సంస్థ




**అక్షర విజేత గజ్వేల్ :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఆగస్టు 15న ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను ఎగరవేయాలని బుధవారం రోజు జాతీయ జెండాలను ఆవిష్కరించి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటైనా మన మూడు రంగుల జెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటాన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మనదేశం అన్నారు. సర్వ మతాలకు మన భారతదేశం పుట్టినిల్లు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్పూర్తి కోసం ప్రతి ఒక్కరం జెండా ఎగరవేయాలన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఆర్ కృష్ణయ్య,తహశీల్దార్,

చేవెళ్ల



**అక్షర విజేత :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు చేవెళ్ల మండలం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలకు తెలియచేయునది ఏమనగా వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసినందున రేపు, ఎల్లుండి రంగా రెడ్డీ జిల్లాలో అత్యంత భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇందుములంగా, చేవెళ్ల మండలం పరిధిలో ఉన్న గ్రామల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను

## డెయిరీ ఫామ్షెడ్డు తగలబడి రెండు బర్రెలు దుడ్డెలు మృత్యువాత



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట్ మండల కేంద్రంలోని బొజ్జ తాండలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బోజ్యా తాండాకు చెందిన బానోతు లక్ష్మణ్ అనే రైతు ఊరి బయట డెయిరీ ఫామ్ షెడ్డు వేసుకొని ఉపాధి పొందుతున్నాడు. బుధవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు షెడ్డుకు మంటలు అంటుకొని రెండు బర్రెలు, ఐదు దుడ్డెలు మంటలకు కాలి మృతి చెందాయి. షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయని, లేదా పక్కనే గడ్డివాముకు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే మూడు లక్షల పదివేలు పెట్టి రెండు బర్రెలను కొనడం జరిగిందని బాధితులు వాపోయాడు. వీటి విలువ సుమారు రూ. 5 లక్షల వరకు ఉంటుందనిప్రభుత్వంఅధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు లక్ష్మణ్ కోరాడు. సంఘటన స్థలానికి మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి ఆదేశాల మేరకు ఆర్ ఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము అని అన్నారు.

# భారీ వర్ష సూచన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరం అయితేనే బయటికి రండి.

చేపల వేటకు, ఫోటో లు సెల్ఫీలు, వీడియో రీల్స్ కొరకు చెరువులు, కుంటల వద్దకు వెళ్ళవద్దు.

క్షేత స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలి.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

గ్రామాల్లో టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయండి.

జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి ,:** వచ్చే రాగల 4 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో ఏ ఎస్పి. శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు చా తప్పకుండ పాటించాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామ స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యత లను సజావుగా నిర్వర్తించాలన్నారు ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు కాజ్ వే ల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్త లు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారుశిథీలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థుల పట్ల జాగ్రత్త గా ఉండాలని, బయటకు రాకుండా చూడాలన్నారు. పొంగి పొర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధుల ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతీ శాఖ అధికారులు తమ పరిధిలో గల సిబ్బంది తో వెంటనే సమావేశం పెట్టుకొని తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారువర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ "టోల్ ఫ్రీ నెంబర్ 18004257109" కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయ మైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# యూరియా కోసం గజ్వేల్ రైతుల ఆగ్రహం

యూరియా స్టాక్ లేదు అని బోర్డు ఏర్పాటు

బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కళ్యాణ్ కర్ నరసింహారావు







**అక్షర విజేత గజ్వేల్ :** యూరియా స్టాక్ లేదు అని బోర్డు ఏర్పాటు చేయడంపై బుధవారం యూరియా కోసం గజ్వేల్ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కళ్యాణ్ కర్ నరసింహారావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందే నీళు ,,నిధులు,నియామకాలు ఆత్మగౌరవంతో రైతాంగం సుఖసంతోషాలతో ఉండాలని ఆ రోజు కేసీఆర్ నడుంబిగించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరగగానే ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత తీసుకొని పూర్తి చేసినటువంటి నాయకుడు,అదే విధంగా రైతుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా 24గంటల కరెంటు,సకాలంలో ఎరువులు,రైతుబంధు ఇచ్చినటువంటి నాయకున్ని ఇప్పుడున్నటువంటి ప్రభుత్వం చిల్లర మాటలు, చిల్లర చేష్టలతో చిన్న చూపు చూసే విధంగా చేస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు తీరుద్దామన్న ఆలోచన లేదు.గజ్వేల్ కాంగ్రెస్,బిజెపి నాయకులకు మా యొక్క చిన్న సూచన అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ప్రభుత్వంలో ఉన్నది.మీరే ప్రతిపక్షాలుగా మేము ప్రశ్నించే హక్కు మాత్రమే ఉన్నది.సమస్యలు తీరాల్సిన బాధ్యతలో మీరు మొద్దు నిద్ర వహించడం వల్ల గజ్వేల్ రైతాంగం మొత్తం రోడ్డు మీద వచ్చి నిలబడుతున్నది.వారి బాధలు మీకు పట్టడం లేదా, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సరిపడినంత యూరియా ఇస్తున్నామని చెప్పి గొప్పలు చెప్పుకుంటుంది.మరి ఆ యూరియా మొత్తం ఎక్కడ ఉన్నది.రైతాంగం రోడ్డు మీద ఎందుకు నిలబడుతుంది.ఇక్కడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల ఇళ్లల్లో చేరుతుందా లేదా అధికారులు సరైన సమయంలో నివేదికలు పంపడంలో విఫలమయ్యారా ఇప్పటికైనా కేసీఆర్,కేసీఆర్ కుటుంబం పైన ఆరోపణలు మాని ప్రజల సమస్యలను తీర్చడంలో మీరు శ్రద్ధ చూపించాలని ప్రజల బాగోలుగోలు చూడడంలో ప్రయత్నం చేస్తారని మరొకసారి కోరుకుంటూ గజ్వేల్ ప్రాంతంలో ఆ రోజే కేసీఆర్ రైతాంగం ఇబ్బంది.పడొద్దు అని రేక్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగింది.అన్ని వసతులు ఏర్పాటు చేసినాక కూడా వాటిని వాడుకోవడంలో విఫలం అవుతుంది.అంటే మీ చేతకాని ప్రభుత్వం వల్లనే కాబట్టి మీకు రోజులు దగ్గర పడ్డాయని చెప్పి గుర్తుంచుకోవాలి.ఇప్పటికైనా ఉన్న సమయాన్ని ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం కాకుండా ప్రజల సమస్యలను తీర్చడంలో ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నానని తెలియజేశారు.


## వర్షానికి కూలిపోయిన గ్రామపంచాయతీ ప్రహరీ గోడ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వర్షానికి ముకునూరు గ్రామపంచాయతీ ప్రహరీ గోడ కూలిపోవడంతో ఎంపీఓ రఘు పరిశీలించారు. గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ముకునూరు గ్రామపంచాయతీ ప్రహరీ గోడ కూలిపోయింది. ఇబ్రహీంపట్నం ఎంపీఓ రఘు బుధవారం పరిశీలించి అంశాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు వర్షాలు తగ్గేంత వరకు చెట్ల కింద గాని స్తంభాల దగ్గర గాని ఉండరాదని, ప్రయాణాలు చేసేటప్పుడు వర్షములో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## బానోత్ వెన్నెల సైకిల్ యాత్ర అభినందనీయం

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్.






**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** మహిళా సాధికారితే ధ్యేయం గా కామారెడ్డి కి చెందిన బానోత్ వెన్నెల చేపట్టిన సైకిల్ యాత్ర అభినందనీయమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. బానోత్ వెన్నెల కామారెడ్డి నుండి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లో మహిళా సాధికారిత కోసం చెపట్టిన సైకిల్ యాత్ర బుధవారం ములుగు జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ వెన్నెల సైకిల్ యాత్ర కి స్వాగతం పలికి సన్మానం చేశారు.అనంతరం బాదం ప్రవీణ్ మాట్లాడుతూ, మహిళా సాధికారత కోసం డిగ్రీ చదువుతున్న వెన్నెల సైకిల్ యాత్ర చేపట్టడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యం గా మహిళలకు వెన్నెల స్ఫూర్తి దాయకమని ఆయన కొనియాడారు. వెన్నెల ఖర్చుల నిమిత్తం బాదం ప్రవీణ్ రూ. 1000/ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి, ఆకుతోట అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల( డ్రగ్స్) నిరోధక ప్రతిజ్ఞ





**అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగంగా (డ్రగ్స్) మాదక ద్రవ్యాల నిరోధ ప్రతిజ్ఞ విద్యార్థులతో చేయించినారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని, ఎక్కడ డ్రగ్స్ సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరి,సతీష్ , ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ బి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్

జీవన్గి గ్రామంలో అకాల వర్షంతో ఇళ్లలోకి చేరిన వరద నీరు బాధ్యతలకు

15 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో ఇటీవల అకాల వర్షానికి వరద బాధ్యత కుటుంబాలకు బుధవారం తాండూర్ బి వి జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ 15 వరద బాధ్యత కుటుంబాలకు చేయూతనందించాలనే సదుద్దేశంతో నిత్యవసర వస్తువుల 15 కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సునీల్ ప్రసాద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తిరంగా ర్యాలీ

బిజెపి రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ పిలుపుమేరకు

బైకు ర్యాలీ నిర్వహించారు..





**అక్షర విజేత:రఘునాథపల్లి :** రఘునాథపల్లి,మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ అధ్యక్షతన భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షులు బోల్ల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు కల్నల్ డా.బిక్షపతి గారు పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్క భారతీయులు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్,మర్కాల వెంకట్ రెడ్డి, వల్లాల ఉపేందర్,యామంకి కొమురెల్లి, వల్లపు తిరుమల్ ప్రసాద్, కట్ల సదానందం, లెక్కల దామోదర్ రెడ్డి,ద్యావర రాజు,మల్కపురం శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ఉడుత రంజిత్ యాదవ్ ,తుమ్మలపల్లి సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వాసుదేవర్ రెడ్డి, గాదె ఉపేందర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట మహేష్,కట్ట రాజేష్,బూత్ అధ్యక్షులు మహేందర్,బిక్షపతి, శ్రీనివాస్,గణేష్,ప్రవీణ్,జంపి,యువ మోర్చా కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 15 మందికి జరిమానా

ఐదుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 15 మందికి జరిమానా విధించగా ఐదుగురికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సి ఐ ప్రసాద్ తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 20 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం సి ఐ ప్రసాద్ బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ ఎదుట హాజరుపరచగా 15మందికి 28000 /- జరిమానా విధించగా, నునావత్ ఫకీరా, మహమ్మద్ సమీర్,మల్ల మాధవరెడ్డి, ఆకుల మహేష్ లకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా, మరో వ్యక్తి తోకల రవికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో భగవంతుని ఆరాధన

అభయ ఆంజనేయస్వామికి ఘన స్వాగతం పలికిన తంగడపల్లి గ్రామస్తులు





**అక్షర విజేత చేవెళ్ల :** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జి ఆర్ స్వామి వారి ఆధ్వర్యంలో నేటి నుండి 18 వ తారీకు వరకు ఈ మహోత్సవ కార్యక్రమం జరుగుతాయి.. మొదటి రోజు విగ్రహాలను మరియు ధ్వజ స్తంభాన్ని గ్రామంలో కళాకారుల బృందాలతో కేరళ వాయిద్యాలతో ఆటపాటలు తో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ఊరేగించారు. మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, రాములు గౌడ్ మాట్లాడుతూ. కేశవ ఆరాధన,పుణ్య ఆవచనం,రక్షబంధ అంకురారోపణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం రోజున మూల మంత్రాలతో హోమ గుండాలను ఏర్పాటు చేసి జలదివనం పుణ్యా హారతి లాంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి భక్తులందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా పట్లోళ్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర వెలుగు, చేవెళ్ల :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఈ రోజు చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మండల టిఆర్ఎస్ నాయకులు మరియు కృష్ణారెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ కేకు కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలకాలం సమాజం, సామాజిక సమ జీవనాన్ని జీవించడానికి కృషిచేసేందుకు ఉండాలని కోకుంటూ మీకు ఇష్టంలేకున్నా మీరు క్షేమంగా మాలో ఒకరిగా ముందుండాలని కోరుకుంటూ ఈ రోజు మీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధ వ్యతిరేక ప్రతిజ్ఞ





**అక్షర విజేత గజ్వేల్ :** డ్రగ్స్,గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మర్కూక్ ఎస్సై దామోదర్ సూచించారు.మర్కూక్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులతో కలిసి బుధవారం రోజు మాదకద్రవ్యాల నిరోధ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్సై దామోదర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ నియంత్రణ గురించి పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.మన చుట్టుపక్కల వారు మన పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని తెలిపారు,ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు.సరదా గురించి తీసుకుంటే,డ్రగ్ ఒక వేసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు.డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు.డ్రగ్స్,గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. వెంకటేశం,మండల పిఆర్టియు అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్,రమణారావు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మాట నిలబెట్టుకున్న

బీఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్

చేవెళ్లలో ఎస్సి వసతి గృహం ఆవరణలో నిలిచిన వర్షం నీటి తొలగింపునకు చర్యలు

మొరం (మట్టి) పోయించి సమస్యకు పరిష్కారం చూపిన నేత



**అక్షర విజేత,చేవెళ్ల :** ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం అసౌకర్యానికి గురవుతున్నారు. చేవెళ్లలో ని ఎస్సి బాలుర వసతి గృహంలో ఆవరణలో వర్షం నీరు నిలవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యార్థుల సమస్యపై సోషల్ మీడియాలో వచ్చిన సమాచారానికి బీఆర్ఎస్ నాయకుడు విగ్నేష్ గౌడ్ స్పందించారు. మంగళవారం విద్యార్థులతో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆయన, మాట నిలబెట్టుకుని బుధవారం తన సొంత ఖర్చుతో మొరం పోయించారు. సమాజ సేవ పట్ల ఆయన చూపిన కర్తవ్యనిష్ఠకు విద్యార్థులు, అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవి కాదు.. ప్రజా సంక్షేమమే ముఖ్యం

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

12 గంటల్లో 24 గ్రామాలలో పర్యటించి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.






**అక్షర విజేత తల్లాడ :** సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి బుధవారం తల్లాడ మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా 12 గంటల్లో 24 గ్రామాలు పర్యటించి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను నేరుగా లబ్ధిదారులకు అందించి పలువులను ఆశ్చర్యానికి గురి చేశారు. లబ్ధిదారులను వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు మట్టా రాగమయి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి తమ వంతు సహకారాలు ఎల్లవేళలా అందించడానికి సిద్ధంగా ఉన్నానని, భగవంతుడు మీకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాడని మీకు సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాలలోకి వచ్చానని మీకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల యొక్క అవసరాలు తీరుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి కార్యకర్త తమ వంతు బాధ్యతగా తీసుకొని పార్టీ యొక్క విజయంలో పాలుపంచుకోవాలని కోరారు. మన ఆశయం ఆలోచన గొప్పదైతే సృష్టి భగవంతుడు మనకు సహకరిస్తాడని మీ అందరి సహకారం వల్ల నేను మీకు సేవ చేయగలుగుతున్నానని తెలిపారు. ఒక మహిళ శాసనసభ్యులు ఇలా నియోజవర్గ పరిధిలోని ప్రజల కోసం చేస్తున్న సేవను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకులపై బిఆర్ఎస్ కుట్రలు కుతంత్రాలు

రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మూడున్నర కోట్ల ప్రజల ఆకాంక్ష. అరవైయేండ్ల నిరీక్షణ.'మా తెలంగాణ మాగ్గావాలె' అని.. ఊరూవాడ ఒక్కటి చేసి సబ్బండ వర్గాలను ఏకంచేసి తెలంగాణ సాదనలో కీలక పాత్ర వహించిన కోదండరామ్,పైననా మీ కుట్రలు నిఖార్సయిన ఉద్యమకారుల ఆ త్మ గౌ ర వా న్ని మంటగలపడానికి, వారి అస్తిత్వాన్ని అవహేళన చేయడానికి బిఅర్ఎస్ పన్నని కుట్రలు లేవు. ఆడని డ్రామా లేదు. నాడు సమక్యవాదుల కుతంత్రాలను తిప్పికొట్టడానికి.. ఉద్యమ తీవ్రతను.. స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటి చెప్పడానికి దండోరా వేసి.. దండును కూడగట్టి.. 'జై తెలంగాణ' అంటూ పురుడు పోసుకున్నది కోదండరామ్ ఛైర్మన్ గా తెలంగాణ జెయింట్ యాక్షన్ కమటి. వారి ఆద్వర్యంలో సకల జనుల సమ్మే, సాకరహారం లాంటి అందోలనలతోనే కదా తెలంగాణ రాష్ట్రం సహకారం అయ్యింది. అలాంటి నికాసైన తెలంగాణ ఉద్యమ నాయకుడి పైనానా మీ అక్కసు.తెలంగాణ. ఆత్మగౌరవ ప్రతీకగా పరిపాలనా కొనసాగాలి అన్నందుకా, తెలంగాణ అస్తిత్వాన్ని గొప్పగా చాటేలా పరిపాలన ఉండాలన్నందుకా కోదండరామ్,పైనా పగా.. తెలంగాణ పునర్నిర్మాణంలో ఎక్కడ ముఖ్య భూమిక పోషిస్తాడో అన్న దుష్ట సంకల్పంతో కోదండరామ్ ని పరిపాలనలో భాగస్వామ్యం కాకుండా చేసింది బిఅర్ఎస్. బిఅర్ఎస్ చేసే కుట్రలను తెలంగాణ ప్రజలు హర్షించరు అని బిఅర్ఎస్ నాయకులు గ్రహించాలని పాండురంగా రెడ్డి అన్నారు,

## కొండగట్టులో పోలీసుల భద్రతా తనిఖీలు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం డాగ్ స్క్వాడ్,బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది.ఈ క్రమంలో ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో డాగ్ స్క్వాడ్ మరియు బాంబ్ డిస్పోజల్ (బిడి) టీమ్ సహకారంతో భద్రతా తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సమయంలో ఆలయ ప్రధాన ద్వారం,మండపాలు, భక్తుల ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు,పార్కింగ్ స్థలాలు, వసతి గృహాలు మరియు పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు.అనుమానాస్పద వస్తువులు,ప్యాకేజీలు,సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యక తనికి నిర్వహించారు.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని తనికిలు నిర్వహించడం జరిగింది. ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమైన ఆలయాలు, పుణ్యక్షేత్రాలు,పండుగలు మరియు ప్రత్యేక రోజుల్లో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేయడం జరుగుతుందని అన్నరు.ఎవరైనా అనుమానాస్పద వస్తువులు, వాహనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్ కి సమాచారం ఇవ్వాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌తో పాటు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించిన జర్నలిస్టులు..





**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా చందుర్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "మొబైల్ ఫోన్ వాడకం దానివల్ల కలిగే లాభాలు – నష్టాలు" అనే అంశంపై మండల స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రతిభ, బండపల్లి ప్రధానోపాధ్యాయులు జగపతి రెడ్డి మాట్లాడుతూ పిల్లల సృజనాత్మకతను గుర్తుంచడానికి వ్యాసరచన పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని చందుర్తి ప్రెస్ క్లబ్ వారు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, పిల్లల సృజనాత్మకతను పెంపొందించడానికి మునుముందు మరిన్ని కార్యక్రమలు చేపట్టాలని తెలిపారు. మండల స్థాయి వ్యాసరచన పోటీలో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి మహి దీక్షిత (జెడ్పిహెచ్ఎస్ మల్యాల), ద్వితీయ బహుమతి లతిక శ్రీ (జెడ్పిహెచ్ఎస్ లింగంపేట), ఇంగ్లీష్ మీడియం మొదటి బాహుమతి ఎం. లిఖిత్ (జెడ్పిహెచ్ఎస్ మరిగడ్డ), శ్రీ చరణ్ (జెడ్పిహెచ్ఎస్ నర్సింగాపూర్), కన్సోలేషన్ బహుమతులు వి. ఆకర్షణ (జడ్పిహెచ్ఎస్ మూడపల్లి), వి. వరుణ్ (జెడ్పిహెచ్ఎస్ జోగాపూర్) గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, అమర్ నాథ్, జనార్ధన్, పావని, చైతన్య, చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య, జర్నలిస్ట్ లు మ్యాకల కొమురయ్య, బోట్లవార్ శ్రీనివాస్, మర్రి నిశాంత్, వంకాయల కార్తీక్, మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అప్పు తెలంగాణకు ముప్పు

### రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి రికార్డు నెలకొల్పిన రేవంత్ సర్కార్

### అన్ని వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టిన కాంగ్రెస్

### కాంగ్రెస్ పాలనలో అనాధాలా నిజామాబాద్ జిల్లా

### బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానమంటూ లేకుండా ఇష్టాను సారంగా తెస్తున్న అప్పు తెలంగాణ రాష్ట్రానికి ముప్పుగా పరిణమిస్తోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేస్తూ సరికొత్త రికార్డులు నెలకొల్పుతోందని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅన్ని వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టిందని, అప్పు తేనిదే పూట గడవదన్న రీతిలో విచ్ఛిన్నకర పాలన సాగిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల కాలంలో రూ.2.2 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని, ప్రతీ నెలా రూ. 11వేల కోట్లు, రోజుకు రూ. 360 కోట్లు, గంటకు రూ. 15కోట్లు, ప్రతి నిమిషానికి రూ. 25లక్షల చొప్పున అప్పులు చేసి ఒక కొత్త పథకం చేపట్టిన పాపాన పోలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కేవలం రూ.2.8 లక్షల కోట్లు మాత్రమేనని,సమైక్య రాష్ట్రం నుంచి వచ్చిన రూ.75వేల కోట్లతో కలిపి మొత్తం రూ. 3.5 లక్షల కోట్లే తెలంగాణ అప్పు అని కేంద్ర ప్రభుత్వమే ప్రకటించడం ఇంత కాలం విష ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ కు చెంప పెట్టు అని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం సృష్టించిన ఆస్తుల విలువ రూ. 4.16 లక్షల కోట్లు అని ఆయన వెల్లడించారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరగని పల్లె లేదు, సంక్షేమం అందని ఇల్లు లేదు అని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, కాకతీయ వంటి పథకాలు కేసీఆర్ ప్రభుత్వ కీర్తి కిరీటాలుగా జీవన్ రెడ్డి అభివర్ణించారు. కాంగ్రెస్ చెప్పు కోవడాని కేముంది? కాళేశ్వరం డ్యామా? కల్యాణ లక్ష్మి స్కీమా? అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఆటకెక్కాయని, 420 హామీలు బుట్టదాఖా లయ్యాయని జీవన్ రెడ్డి పేర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ ఒక్క వర్గం వారికి ఏమిచ్చారో చెప్పే దమ్ముందా? అని నిలదీశారు.రైతులకు రుణమాఫీ అమలు కాలేదని, రైతుభరోసా రాలేదని, మరణించిన రైతు కుటుంబాలకు రైతుబీమా ఇవ్వడం లేదని, కరెంటు ఎప్పుడొస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, చేనేత కార్మికులు మళ్లీ సమస్యల పాలవుతున్నారని,గీత కార్మికులకు సర్కార్ భరోసా లేదని ఆయన తెలిపారు. దళిత బంధు, బీసీ బంధు ఊసేలేదని, పేదింటి ఆడపిల్లల పెండ్లిండ్ల సందర్భంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద ఇస్తామన్న తులం బంగారం అతీగతి లేదు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 25వందల చొప్పున ఇస్తామన్న హామీకి దిక్కే లేదు.నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వరని,నిరుద్యోగ భృతి ఏమైందో కాంగ్రెస్ నాయకులే చెప్పాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, పట్టించుకునే దిక్కులేక జిల్లా అనాధాల మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు మంత్రి లేరని, జిల్లా ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ నుంచే ఉన్నా ఆయన ఏ నాడూ జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ లు ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా అవతారమెత్తి దోచుకునే పనిలో బిజీబిజీగా గడుపుతున్నారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్,సుజీత్ సింగ్ ఠాకూర్,రాజేశ్వర్ రెడ్డి, మాస్త్రప్రభాకర్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, శ్రావణ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయం గురుకుల నిలయం




### ప్రతి నెల 8 లక్షల అద్దె చెల్లిస్తున్న కనీస సౌకర్యాలు శూన్యం.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రభుత్వము ఏర్పాటు చేసిన వసతి గృహాల సమస్యల వలయంలో చిక్కుకుని విద్యార్థులు చదువుల పోరాటం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామంలో మహాత్మ జ్యోతి రావుపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మూత్రశాలలకు సరైన నీటి సదుపాయం లేక దుర్వాసన చెందుతూ తలుపులు సైతం లేకపోవడంతో ఈగలు వాలి దుర్వాసన చెందుతున్నాయి. వర్షానికి అక్కడక్కడ కురుస్తుండడంతో పాటు కనీసం కిటికీలు, తలుపులు సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడ వర్షాలకు గోడ పెచ్చులు ఉడిపడుతున్నాయి, గత రెండు రోజులుగా విద్యుత్ సదుపాయం కూడా లేకపోవడం విశేషం, డైనింగ్ హాల్ లో కనీసం ఫాన్స్ కూడా లేవు, సరైన ప్రహరీ గోడ కూడా లేదు. ప్రభుత్వం ఈ బిల్డింగ్ అద్దె ప్రతినెల లక్షలలో చెల్లిస్తున్న బిల్డింగ్ యజమాన్యం సరైన వసతులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలుపుతున్నారు. ప్రభుత్వం ఇకనైనా రెసిడెన్షియల్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి విద్యార్థుల కష్టాలను పరిష్కరించాలని కోరారు.





# డ్రగ్ రహిత సమాజం మన అందరి బాధ్యత

### మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత.

### డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం




**అక్షర విజేత గజ్వేల్ :** నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్ ముత్యంరాజు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్ టీ జంక్షన్ వద్ద మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ గజ్వేల్ పట్టణ ప్రజలకు యువకులకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ డ్రగ్ గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ నియంత్రణ గురించి పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మన చుట్టుపక్కల వారు మన పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని తెలిపారు.ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. సరదా గురించి తీసుకుంటే డ్రగ్ ఒక వేసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. ట్రక్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. మీకు తెలిసిన వారు మీ చుట్టుపక్కల మీ గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మినా సేవించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా డయల్ 100 కాల్ చేసి తెలుపాలని సూచించారు. డ్రగ్, గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు.మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా%ష్ట్ర% ఉండడానికి కృషి చేస్తానని డ్రగ్స్ అమ్మకము కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తాండూరు పట్టణంలో నెహ్రూ గంజ్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు తిరంగా ర్యాలీ

**అక్షర విజేత, తాండూర్ :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్గర్ తిరంగా ????అభియాన్ కార్యక్రమం తాండూరు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నేడు ఉదయం 10 గంటలకు గంజ్ రేణుక ఎల్లమ్మ గుడిలి నుంచి స్టార్ట్ అయ్యి మల్లప్ప మడిగా, శివాజీ చౌక్, వి వి హెచ్ ఎస్, మర్రి చెట్టు కూడలి, గాంధీ చౌక్ భద్రప్ప గుడి చౌరస్తా మార్వాడి బజార్ డీఎస్పీ ఆఫీస్ సర్కిల్ శాంతి మాల్ చౌరస్తా వినాయక చౌక్ ఇంద్ర చౌక్ మీదుగా అంబేద్కర్ కూడలి బస్టాండ్ సర్కిల్ వద్ద ముగుస్తుంది ఇట్టి కార్యక్రమంలో బిజెపి శ్రేణులు జాతీయవాదులు రాజకీయ నాయకులు వ్యాపార సంఘ నేతలు కుల సంఘాల నేతలు మహిళలు విద్యార్థులు యువకులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరుగుతుంది

# 42 శాతం బీసీ రిజర్వేషన్ కు బిజెపి ఎంపీలు అనుకూలమా...? వ్యతిరేకమా...?

## రామడుగు ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కేంద్ర మంత్రి బండి సంజయ్, నిజాంబాద్ ఎంపీ అరవింద్, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ లు బీసీ రిజర్వేషన్ కు వ్యతిరేకామా...? అనుకూలమా..? చెప్పాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ కొరకు రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్రంపై బీజేపీ ఎమ్మెల్యేలు ఒత్తిడి తేవాలని అన్నారు. లేకపోతే బిజెపి ఎంపీలను గ్రామాల్లో తిరగకుండా బీసీ ప్రజలు తరిమి కొడతారని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ధర్పల్లి మండలం లోని రామడుగు గ్రామ శివారులో ఉన్న రామడుగు ప్రాజెక్టుకు సంబంధించిన కుడి ఎడమల కాలువల నుంచి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నీళ్లను విడుదల చేశారు. రామడుగు ప్రాజెక్టు కట్టమీద ఉన్న కట్ట మైసమ్మ కి పూజ చేసి, అనంతరం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ రామడుగు ప్రాజెక్టు నుండి వివిధ గ్రామాలకు ఆయకట్టు ద్వారా నీళ్లు వెలుతాయని అన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు క్రింద ఉన్న పంట పొలాలు ఎండి పోతున్న యని రైతులు రూరల్ ఎమ్మెల్యే కు విన్నవించుకోవడంతో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి, ఆయకట్టు పంట పొలాలకు బుధవారం రోజు నీళ్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. సుద్దులం, రామడుగు, మైలారం, కోరట్పల్లి, కలి గౌడ్ చింతలూరు మనోహరాబాద్, వంటి గ్రామాల పంట పొలాలకు నీరు చేరుతుందని అన్నారు. రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్షమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించిందని అన్నారు, అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ కు టిఆర్ఎస్ బిజెపి నాయకులు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న బాలరాజ్, డిష్పల్లి మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు, ధర్పల్లి మండల తహసిల్దార్ శాంత, ఎంపీడీవో, రామడుగు వీడీసీ చైర్మన్ రాజారెడ్డి, సుద్దులం విడిసి చైర్మన్ సాయి రెడ్డి, రాముడు గ్రామ శాఖ అధ్యక్షులు ఆనంద్,సుద్దులం గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కిస్మిస్‌లను అసలు రోజూ ఎన్ని తినాలి..? ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయి..?



మనకు తినేందుకు అనేక రకాల డ్రై ఫ్రూట్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కిస్మిస్‌లు కూడా ఒకటి. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా పిలుస్తారు. వీటిని మనం స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటాం. ఇవి ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను అందిస్తాయి. అయితే కిస్మిస్‌లను రోజూ నీటిలో నానబెట్టి తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతున్నారు. కానీ కిస్మిస్‌లను అసలు రోజుకు ఎన్ని తినాలి.. అనే సందేహం వస్తుంటుంది. ఇందుకు వారు ఏమని సమాధానం చెబుతున్నారంటే.. కిస్మిస్‌లను పెద్దలు అయితే రోజుకు 50 గ్రాముల వరకు తినవచ్చు. నీటిలో నానబెట్టి తింటే పోషకాలు శరీరానికి సరిగ్గా లభిస్తాయి. పిల్లలకు అయితే 20 గ్రాముల మేర కిస్మిస్‌లను రోజూ నీటిలో నానబెట్టి తినిపించవచ్చు. దీంతో సులభంగా జీర్ణమవుతాయి.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

కిస్మిస్‌లను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. వీటిల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సాఫీగా జరుగుతాయి. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రాత్రి పూట కిస్మిస్‌లను నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే శరీరం చాలా వరకు పోషకాలను సులభంగా గ్రహిస్తుంది. అలాగే సులభంగా జీర్ణమవుతాయి కూడా. కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటు నియంత్రించేందుకు సహాయం చేస్తుంది. వీటిల్లో పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**శక్తికి, ఉత్తేజానికి..**

కిస్మిస్‌లను రాత్రి పూట నీటిలో నానబెట్టి వాటిని ఉదయం తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. బద్దకం పోతుంది. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. ఎంత పనిచేసినా చురుగ్గానే ఉంటారు. కిస్మిస్‌లలో పిండి పదార్థాలు, గ్లూకోజ్, ఫ్రక్టోజ్ అనే సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందించి ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. కిస్మిస్‌లలో ఫినాల్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం కారణంగా ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు

**.ఎముకల దృఢత్వానికి..**

కిస్మిస్‌లలో ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన అనేక పోషకాలు ఉంటాయి. క్యాల్షియం, మెగ్నిషియం, బోరాన్ అధికంగా ఉంటాయి. బోరాన్ వల్ల కిస్మిస్‌లలో ఉండే క్యాల్షియం, మెగ్నిషియంలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తం తక్కువగా ఉన్నవారు సాధారణ కిస్మిస్‌లకు బదులుగా నలుపు రంగులో ఉండే కిస్మిస్‌లను నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ఇలా కిస్మిస్‌లను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# అసలేంటి మైక్రోచీటింగ్.. దీనివల్ల పచ్చటి కాపురాలు ఎందుకు కూలిపోతున్నాయి?



మైక్రో చీటింగ్.. చిన్నగా మొదలై, బంధాలను బలహీన పరుస్తున్నది. పచ్చటి కాపురాల్లో నిశ్శబ్దంగా చిచ్చుపెడుతున్నది. భాగస్వామి తెలిసీతెలియకుండా చేసే చిన్నచిన్న పొరపాట్లే.. పెద్దపెద్ద సమస్యలుగా మారుతున్నాయి. కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయి. అసలు.. ఏమిటీ మైక్రో చీటింగ్!? దీనివల్ల కాపురాలు ఎందుకు కూలుతున్నాయి? అన్ని విషయాలనూ భార్యతో పంచుకునే భర్త.. కొన్నిటిని మాత్రం ఆమెకు అస్సలు తెలియనివ్వడు. పొద్దంతా ప్రేమగా మెలిగే భార్య.. రాత్రిపూట ఎవరితోనో చాటింగ్ చేస్తుంటుంది. మాజీ భాగస్వామితో మళ్లీ టచ్‌లోకి వచ్చేవారు కొందరైతే.. ఆఫీస్ కొలీగ్స్‌తో రాసుకుపూసుకు తిరిగేవారు మరికొందరు. ఇలా, భాగస్వామిని పూర్తిగా నిర్లక్ష్యం, మోసం చేయకుండా.. చిన్నచిన్న తప్పులు చేస్తుండటమే.. 'మైక్రో చీటింగ్'. ఇది అక్రమ సంబంధం అంత స్పష్టంగా ఉండదు. భావోద్వేగాల పరంగా.. మోసపూరితంగానూ కనిపించదు. కానీ, ఈ తరహా చిన్నచిన్న మోసాలు.. ఇప్పుడు చాపకింద నీరులా వ్యాపిస్తున్నాయి. ఎన్నో కాపురాలను కూలుస్తున్నాయి. నిజానికి ఇలాంటి వాళ్లంతా తాము హద్దు దాటుతున్నామని గ్రహించడం లేదని నిపుణులు చెబుతున్నారు. చాలామందికి చెడు ఉద్దేశాలు కూడా ఉండవని అంటున్నారు. కానీ, ఇలాంటి చిన్నచిన్న తప్పులతోనే దంపతుల మధ్య నమ్మకం, భావోద్వేగ భద్రత దెబ్బతింటున్నాయి. దీర్ఘకాలంలో విడాకులకూ దారితీస్తున్నాయి. ఈ క్రమంలో ఏఏ విషయాలు మైక్రో చీటింగ్స్ కిందికి వస్తాయో మానసిక నిపుణులు చెబుతున్నారు.

**మైక్రో చీటింగ్ లక్షణాలు**

మాజీ భాగస్వామితో మళ్లీ టచ్‌లోకి రావడం. వారితో రహస్యంగా మాట్లాడటం.

భాగస్వామికి అసౌకర్యంగా అనిపించేలా సంభాషించడం, సామాజిక మాధ్యమాల్లో చాటింగ్ చేయడం.

భాగస్వామితో కాకుండా వేరేవ్యక్తితో సరసాలాడటం.

ఆఫీస్ కొలీగ్స్‌తో అతి సన్నిహితంగా మెలగడం.

ఇతరులకు విలువైన వస్తువులు బహుమతిగా ఇవ్వడం. పదేపదే ఆర్థిక సాయం చేయడం.

భాగస్వామితో కాకుండా వేరేవారితో నమ్మకంగా ఉండటం.

డేటింగ్ సైట్లలో చేరడం.

**ఇతరుల పట్ల లైంగిక ఆసక్తి చూపడం**

**ఎలా గుర్తించాలి?**

భాగస్వామి 'మైక్రో చీటింగ్' చేస్తున్నారని గుర్తించడం కొంచెం కష్టమే! ఎందుకంటే.. ఇందులోని చాలా విషయాలు బయటికి మామూలుగానే కనిపిస్తాయి. లోతుగా అర్థం చేసుకున్నప్పుడే.. అసలు సంగతి బయటపడుతుంది. ఉదాహరణకు, మీ భాగస్వామి కొన్నిరోజులుగా ఒక్క సహోద్యోగితోనే ఎక్కువ సమయం గడుపుతున్నారని మీకు తెలిస్తే..

అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ, లంచ్ బ్రేక్‌లో వారిద్దరే కలిసి భోజనం చేస్తున్నారనీ, ఆఫీస్‌కు 'పికప్-డ్రాపింగ్' చేస్తున్నారని కూడా తెలిస్తే.. మీ నమ్మకం సడలడం మొదలవుతుంది. ఇక ఆఫీస్ లేని సమయంలోనూ తనతో చాటింగ్ చేయడం, తనకు సంబంధించిన విషయాలను మీ దగ్గర దాచిపెట్టడం లాంటివి గమనిస్తే.. భాగస్వామి 'మైక్రో చీటింగ్' చేస్తున్నాడని అర్థం చేసుకోవచ్చుట. అయితే, 'మైక్రో చీటింగ్' ప్రవర్తనల వల్ల పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ప్రభావితమవుతారని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ తరహా భావోద్వేగపరమైన ఇబ్బందులను ఆడవాళ్లే ఎక్కువగా అనుభవించవచ్చని వెల్లడిస్తున్నాయి. ఇలాంటి విషయాలపై ఇద్దరూ కలిసి చర్చించుకుంటే.. సమస్య పరిష్కారం అవుతుందని అంటున్నారు. చివరిగా.. 'మొక్కై వంగనిది మానై వంగునా!?' అనే సామెత పెద్దలకూ వర్తిస్తుంది. 'మైక్రో చీటింగ్స్' చేస్తున్నవారిని మొదట్లోనే గుర్తించాలి. చిన్నచిన్నగా మోసం చేయడం మొదలైనప్పుడే.. వారి ఆగడాలను అరికట్టాలి. అప్పుడే బంధాలు విచ్ఛిన్నం కాకుండా ఉంటాయి.

# సీనియర్ జర్నలిస్టు నాగన్నకు మాతృవియోగం




**అక్షర విజేత నర్సింహులపేట :** సీనియర్ జర్నలిస్టు నాగన్న మాతృవియోగం విషయం తెలుసుకొని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యా నాయక్ కొమ్ములవంచ గ్రామంలోని నాగన్న స్వగృహానికి చేరుకొని నాగన్న మాతృమూర్తి జయమ్మ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనో ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల శాఖ అధ్యక్షులు మైదం దేవేందర్, కుంభం సువీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, మాజీ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, సలుగు వెంకటేశ్వర్లు,హెూలీ నాయక్, లింగ్యా నాయక్, మారపంగు వీరన్న, రామన్న, లక్ష్మణ్, యూత్ అధ్యక్షులు సురేష్, హరీష్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీధర్ గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో కందుకూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు నల్లి శ్రీధర్ ముదిరాజ్, నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి,హాజరై వ్రత తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీధర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు... వారితో పాటు స్థానిక తాజా మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,లేమూర్ మాజీ సర్పంచ్ గణేష్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,సీనియర్ నాయకుడు లచ్యా నాయక్,నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు..

# వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు



**అక్షర విజేత గరిడేపల్లి :** వ్యక్తి అదృశ్యమైన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలో చోటు చేసుకుంది ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన పులిజాల సుజాత కుమారుడు పులిజాల మధు(36) 20 మార్చి 2025 న ఇంటి నుండి వెళ్ళిపోయాడు. హైదరాబాద్ వెళుతున్న అని చెప్పి బయలుదేరి వెళ్ళి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు.మధు విజయవాడ కు చెందిన రేష్మ ను ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఒక కుమారుడు శ్రీహర్ష(4) ఉన్నాడు.భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో ఇంటి నుండి వెళ్ళడని,ఫోన్ స్విచ్చాఫ్ వస్తుండటంతో తల్లిదండ్రులు బంధువులు,స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించడం లేదు.తల్లి పిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నడకతో క్యాన్సర్ దూరం!



రోజువారీ నడక, ఇంటి పనులు లాంటి తేలికపాటి కార్యకలాపాలు కూడా శరీరానికి మంచి వ్యాయామంగా పరిగణించవచ్చని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన అధ్యయనం వెల్లడించింది. ఈ సాధారణ పనులే క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయని అధ్యయనకారులు వెల్లడించారు. భారీ కసరత్తుల కన్నా రోజూ వేసే అడుగుల సంఖ్య, చురుకుగా ఉండటమే క్యాన్సర్ నివారణలో చాలా కీలకమని ఈ పరిశోధన స్పష్టం చేసింది. కఠినమైన వ్యాయామాలు చేయకపోయినా, రోజువారీ సాధారణ కదలికలు ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నది. ఆక్స్‌ఫర్డ్ సెంటర్ ఫర్ ఎర్లీ క్యాన్సర్ డిటెక్షన్ నిర్వహించిన ఈ అధ్యయనంలో రోజుకు 5,000 అడుగులు నడిచే వారితో పోలిస్తే 7,000 అడుగులు నడిచే వారిలో క్యాన్సర్ ప్రమాదం 11% తగ్గిందని తేలింది. 9,000 అడుగులు నడిచే వారిలో ఈ ప్రమాదం 16% వరకు తగ్గిందట. 'సాధారణ నడక, ఇంటి పనులు, తేలికపాటి వ్యాయామాలు లాంటివి చేస్తూ రోజూ చురుకుగా ఉండటమే ముఖ్యం' అని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి, రోజూ చురుకుగా ఉండండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. నడకను దినచర్యలో భాగం చేసుకోండి!

# మహిళల భద్రత సామాజిక బాధ్యత



రాష్ట్రంలో మహిళల భద్రత, సంక్షేమం- కేవలం ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమం మాత్రమే కాదు యావత్ సమాజం కలిసికట్టుగా ముందుకు నడవాల్సిన అంశం. విద్య, ఉపాధి, భద్రత వంటి రంగాలలో మహిళలు సాధిస్తున్న పురోగతికి తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం స్పష్టమవుతోంది. మహిళల భద్రతపై ఒక వైపు ప్రభుత్వం, మరో వైపు మహిళా కమిషన్, మహిళా సంఘాలు అనేక చర్యలు తీసుకుంటున్నా.. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై హింసాత్మక ఘటనలు, లైంగిక దాడులు, వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. పోలీసు వ్యవస్థను మరింత బాధ్యతతో, మహిళాభిముఖంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. సంస్కృతి, సంప్రదాయాలకు దిక్సూచిగా నిలిచే దేశంలో కూడా మహిళలకు ఆపదలు పెరిగిపోతున్న కాలంలో వారి భద్రత, రక్షణపై చైతన్యంతో కూడిన చర్చ అవసరం. స్త్రీ ఆత్మగౌరవంతో జీవించగల వాతావరణం ఎంత మేరకు ఉంది? రోడ్డుపై నడుస్తున్నా, వాహనాల్లో, ప్రయాణాల్లో, ఉద్యోగాల్లో, పాఠశాలల్లో... ఇలా అక్కడ, ఇక్కడ అని లేకుండా మహిళలను క్రూరమృగాల్లా వేధిస్తుండటం సమాజాన్ని కళంకితం చేస్తోంది. ఆఖరికి ఇంట్లో కుటుంబసభ్యుల మధ్య కూడా స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి. భారత రాజ్యాంగం మహిళలకు సమానత్వం, హక్కులు కల్పించినా ఆ హక్కులను ఉపయోగించుకునే పరిస్థితి అందరికీ సమంగా లేదు. మహిళలందరికీ భద్రత, రక్షణ చట్టాలపై అవగాహన కలిగించాల్సిన అవసరం ఉంది. మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడం, వేధింపులు, సైబర్ స్టాకింగ్ వంటి నేరాలపై ఐపీసీ, 1860 ప్రకారం సెక్షన్ 354, సెక్షన్ 354ఏడీ, అత్యాచారానికి సంబంధించి సెక్షన్ 375, సెక్షన్ 376లు వర్తిస్తాయి. వివాహిత మహిళపై భర్త, కుటుంబసభ్యుల మానసిక, శారీరక వేధింపులకు సెక్షన్ 498ఏ వంటి చట్టాల గురించి తెలుసుకోవాలి. అదే విధంగా సెక్స్యువల్ హెరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ అట్ వర్క్‌ప్లేస్ యాక్ట్ 2013బీ మైనర్ బాలికలకు రక్షణగా పాక్సో యాక్ట్ 2012 వంటి చట్టాల గురించి బాలికలకు తెలియజేయాలి.

రాష్ట్రంలోని మహిళల హక్కులకు రక్షణ, భద్రత, సురక్షత, సాధికారత కోసం మహిళా కమిషన్ ఏర్పడింది. సివిల్ కోర్ట్‌కి సమానమైన అధికారాలు కమిషన్‌కు ఉన్నాయని 1908 ప్రకారం సెక్షన్ 14 చెబుతుంది. సెక్షన్ 16(1) ప్రకారం బాధిత మహిళల నుంచి వచ్చిన న్యాయబద్ధమైన ఫిర్యాదులను పరిశీలించి తగిన చర్యలు కమిషన్ తీసుకుంటుంది. సెక్షన్ 16(3) ప్రకారం ఎవరైనా అభియోగం ఎదుర్కొంటున్న వ్యక్తి కమిషన్ ముందు నిర్దేశించిన తేదీ నాడు విచారణకు హాజరు కాకపోతే, కమిషన్ ఆ విషయంపై విచారణ నిర్వహించి, అభియోగం నిరూపణ అయితే తగు చర్యకై ప్రభుత్వానికి సిఫారసు చేయవచ్చు, లేదా ప్రాసిక్యూషన్‌ను కూడా ప్రారంభించవచ్చు. సెక్షన్ 21 ప్రకారం ప్రభుత్వం మహిళలకు సంబంధించిన అన్ని విధానపరమైన నిర్ణయాలను తీసుకునే ముందు కమిషన్‌ను సంప్రదించాలి. గృహ హింస, లైంగిక వేధింపులు వంటి అంశాలను కమిషన్ పరిశీలించి పరిష్కార చర్యలు సూచిస్తుంది. సోషల్ మీడియా, ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలిసిన ఘటనలను సుమోటాగా స్వీకరించి సంబంధిత శాఖలకు సూచనలు చేస్తుంది. యూనివర్సిటీలు/ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది. మహిళా కమిషన్ బాధిత మహిళలకు అండగా నిలిచేందుకు అలుపెరగని కృషి చేస్తోంది. బాధిత మహిళలకు తోడుగా నిలిచేందుకు వన్ స్టాప్ సెంటర్లు, అత్యవసర పరిస్థితుల్లో 24/7 ఉచిత సేవలు అందించేందుకు మహిళా హెల్ప్‌లైన్ 181, శక్తి సదన్‌లు, శక్తి నివాస్ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయి. అదే విధంగా ప్రభుత్వాసుపత్రుల్లో మహిళలు, గర్భిణిల వార్డులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి లోపాలను సరిచేస్తుంది. అధికారులతో సమీక్షలు నిర్వహించి సూచనలు చేస్తుంది.

కొద్ది రోజుల క్రితం ఒక జిల్లా జీజీహెచ్‌లో 50 మంది వైద్య విద్యార్థినులపై లైంగిక దాడులకు పాల్పడిన సిబ్బందిపై ఆ విద్యార్థినులు ధైర్యంగా ముందుకు వచ్చి ఘటన వివరాలు చెప్పారు. ఇలాంటి ఘటనలు ఎంతో మంది మహిళలకు ధైర్యాన్ని ఇస్తాయి. గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఘటనలను నిశితంగా పరిశీలిస్తే మోసగాళ్ల ఉచ్చులోపడి బాలికలు అన్యాయంగా బలైపోతున్నారు. చిన్నారి బాలికలు, చదువుకుంటున్న అమ్మాయిలు అనవసర సమస్యల్లో చిక్కుకొని తమ జీవితాలను చెడగొట్టుకుంటున్నారు. ప్రభుత్వం, సామాజిక సంస్థలు, ప్రజలు కలిసి బాలికల రక్షణకు చర్యలు తీసుకోవాలి. బాలికలకు పాఠశాలలోనే తగిన లైంగిక విద్య, గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్, స్వీయరక్షణ విషయాలు నేర్పాలి. ఉద్యోగావకాశాలు, చట్టసభల్లో మహిళల ప్రాధాన్యతను పెంచాలి. మీడియా, పాఠశాలలు, సామాజిక సంస్థలు కూడా మహిళల చైతన్యాన్ని పెంచే దిశగా ముందుకు రావాలి. తల్లిదండ్రులు, సంరక్షకులు పిల్లలపై నిరంతరం దృష్టి ఉంచాలి. ఏవైనా అసాధారణ ప్రవర్తనలు కనిపించినప్పుడు వాటిపై శ్రద్ధ వహించాలి. మహిళా హక్కుల పరిరక్షణ, సమానత్వ సాధన, న్యాయ కల్పనలో మహిళా కమిషన్ పోషిస్తున్న పాత్ర అనన్య సామాన్యమైనది. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాదు సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలుస్తున్న శక్తివంతమైన మాధ్యమం. అయితే, కమిషన్ పనితీరు మరింత సమర్థవంతంగా ఉండాలంటే ప్రభుత్వ సహకారం, న్యాయ వ్యవస్థ స్పందన, ప్రజల భాగస్వామ్యం అవసరం.

# వైవిధ్యం.. కాపాడుకుందాం

ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ వికాస సమితి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 'వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం' అనే అంశంపై ప్రముఖ సినీ నటులు ప్రకాశ్‌రాజ్ చేసిన ప్రసంగం పాఠం. ఇంతమంది నిబద్ధత ఉన్న మహానుభావులు, మేధావులు కూర్చున్న ఈ సభలో ఏం మాట్లాడాలో నాకర్థం కావడం లేదు. నేనెక్కడికి వెళ్లినా కొందరికి ఇబ్బందిగా ఉంటుంది కదా? అందుకే, జయశంకర్ గారికి, ప్రకాశ్‌రాజ్‌కు ఏంటి సంబంధం? ఆయనను ఎందుకు పిలుస్తున్నారన్నారంట? అనేది వారి ప్రశ్న. అలా అడిగినవాళ్లకు జయశంకర్ గారు అర్థం కాలేదు, నేను కూడా అర్థం కాను. మా ఇద్దరిదీ భావజాల బంధమే. అంతే తప్ప ఇంకేముంటుంది? ఈ రోజు కొందరు వక్తలు.. జయశంకర్ సార్ ఉండి ఉంటే స్వరాష్ట్రంగా తెలంగాణను చూడగలిగేవారు అన్నారు. ఈ మాటలు వింటుంటే నాకు తమిళ్‌లో పుదుమైపిత్తన్ అనే ఒక కవి మాటలు గుర్తొచ్చాయి. ఒక గుడి ముందు వెలుగుతున్న దీపానికి జనాలు నమస్కరిస్తుంటే పుదుమైపిత్తన్ ఒక అగ్గిపుల్లకు నమస్కారం చేశాడంట. ఎందుకనడిగితే.. వెలిగే జ్యోతికన్నా, వెలిగించిన అగ్గిపుల్ల పెద్దది కదా అన్నాడంట. అంటే, ఈ రోజు వెలుగుతున్న తెలంగాణ జ్యోతి ఏదైతే ఉందో.. దానికి అగ్గిపుల్ల జయశంకర్ సార్. ఈ రోజు ఆయన జయంతి రోజు మనమిక్కడ కలిశాం, ఆయన గురించి మాట్లాడుతున్నాం, ఆయన స్మరణ చేస్తున్నామంటే ఆయన తెలంగాణకు కారణమైన అగ్గిపుల్లే. ఈ వేదిక నుంచి నేను జయశంకర్ సార్ గురించి మాట్లాడుదామంటే.. ఆయనతో గడిపినవాళ్లు, కలిసి ప్రయాణం చేసినవాళ్లు అంతా మాట్లాడేశారు. ఇంకేదైనా కొత్తగా చెప్పాలంటే గూగుల్ సెర్చ్ చేయాలి. ఆ సంగతి అలా వదిలేస్తే నాకొక సబ్జెక్ట్ ఇచ్చారు మాట్లాడమని. భయమేసింది ఆ సబ్జెక్ట్ చూసినపుడు. అదేమంటే 'వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం'. ఎక్కడో కర్ణాటక నుంచి వచ్చాను సర్. తెలుగులో ఇట్లాంటి టైటిల్ ఇస్తే ఏంజేయాలి నేను? నాకేదో పెద్ద బ్రేకింగ్ న్యూస్‌లా వినపడిందది. కానీ ఆలోచిస్తే లేటెస్ట్ న్యూస్ కాదిది. వైషమ్యాల సుడిలో భారతం.. వైవిధ్యత.. అనేది లేటెస్ట్ న్యూస్ కాదు. చాలా పాత న్యూస్. మనం పేపర్ తీస్తే చూస్తాం కదా? వరద వచ్చి హైదరాబాద్ చెరువులా అయిపోయింది. లేటెస్ట్ న్యూసే, కానీ పాత న్యూసే. రెండేండ్ల కింద కూడా ఇలాగే ఉంది. ఎవ్వరో ఒక రైతు తన పిల్లల్ని , భార్యను చంపి తను ఆత్మహత్య చేసుకున్నాడు. లేటెస్ట్, బ్రేకింగ్ న్యూస్. లేటెస్ట్ న్యూస్ కాదిది. ఎవరో ఇద్దరు వేరే కులపోల్లు, ఆ జాతి, ఈ జాతి లేదు.

ప్రేమించుకున్నారు, పెండ్లి చేసుకున్నారు. ఊరోళ్లందరూ వెళ్లి వాళ్లను చంపేశారు. బ్రేకింగ్ న్యూస్ అంటారు. బ్రేకింగ్ న్యూస్ కాదది. రెండు సంవత్సరాల ముందు విన్నాం. పది సంవత్సరాల ముందు విన్నాం. మా నాన్న విన్నాడు, మా తాత విన్నాడు. ఆ దృశ్యాలు అప్పుడు కూడా చూశారు. ఇప్పుడు టీవీలో చూస్తున్నాం కదా? అది అప్పుడు కూడా చూశారు. అలాగే ఇది కూడా. వైషమ్యాల సుడిలో వైవిధ్య భారతం ఉంది కదా? అది బ్రిటిష్ వాళ్ల నుంచి, వాళ్ల ముందు నుంచి కూడా ఉంది. కానీ, ఇంకా మీరు ఇతిహాసం చూస్తే యావత్ ప్రపంచంలో, మానవ వికాసంలో ఈ వైవిధ్యాన్ని ఎప్పుడూ%ౌ% ఎవరో ఒకరు దానిని వైషమ్యాల సుడిలో పెడుతూనే ఉన్నారు. ఎందుకు మనిషి తరతరాలుగా ఎందుకు, ఇంత అద్భుతమైన ఒక కాన్సెప్ట్‌ను వైషమ్యంలో పెడుతున్నాడని ఆలోచిస్తే.. అసలు డైవర్సిటీ అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలి. వైవిధ్యత అంటే ఏంటి%ౌ% ఇవాళ నన్ను పిలిపించింది కూడా అందుకే అనుకుంటా.. ఎందుకంటే.. బహుశా భారతదేశం కన్నా వైవిధ్యం ఏముంది? దాన్ని నాకన్న అనుభవించినవాళ్లెవరన్నా ఉన్నారా అంటే నాకు కనపడలేదు. ఎక్కడో ఒక సముద్రతీర ప్రాంతం మంగళూరు నుంచి వచ్చిన నాన్న.., ఇంకెక్కడో ఎండిపోయిన గదగ్, బెట్టకేరి, బళ్లారి లాంటి ప్లేస్ నుంచి వచ్చిన అమ్మ బెంగళూరులో స్థిరపడితే, అక్కడ పుట్టిన నేను.. తమిళ్, తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ, ఇలా ఎన్నో నదులు, ఎన్నో భాషలు, ఎంతో సాహిత్యం.. ఎందరో స్నేహితులు.. ఈ దేశానికి ఉన్న ఈ వైవిధ్యం.. దిస్ డైవర్సిటీ దీన్ని నాకన్న అనుభవించినవాడు ఇంకొకడు లేడేమో. ఈ వైవిధ్యత ఉంది కదా? ఇది, ఇక్కడున్న అందరికీతెలుసు. బట్ యంగ్‌స్టర్స్‌కి మనం ఇలాంటి ఒక విషయం గురించి ఎలా వివరించాలి అనే కోణంలో మాట్లాడుతున్నాను నేను. మనిషి జీవితాన్ని, మానవ వికాసాన్ని సుసంపన్నం చేసే ఇంధనమే వైవిధ్యత. డైవర్సిటీ ఈజ్ ఫ్యూయల్ విచ్ ఎన్‌రిచెస్.. హ్యూమన్ లైఫ్ అండ్ ఎవెల్యూషన్ ఆఫ్ మ్యాన్. సింపుల్‌గా మనం ప్రకృతి గురించి తెలుసుకుంటే తెలిసిపోద్ది వైవిధ్యత ఇంపార్టెన్స్ ఏందో.. ఒక అరణ్యం చూడండి. ఎందుకంటే మనం ఈ మధ్యలో ఆ సెన్సిటివిటీని మరిచిపోయాం. ఒక అరణ్యం చూస్తే ఒక మహా వృక్షం, తర్వాత ఒక చిన్న చెట్టు, ఇంకా చిన్న చెట్టు, పాకే చెట్టు, భూమి లోపల పెరిగే చెట్టు.. ఇన్నిరకాలు.. మనిషే లేడక్కడ. అయినా అంతా సుసంపన్నంగా ఉంటుంది. సూర్యుడి ప్రకాశాన్ని భరించగలిగే మహావృక్షం ఉంటే ఆ ప్రకాశాన్ని తక్కువ భరించేది దాని నీడలో ఉంటుంది. ఇంకా తక్కువ భరించేది దాని నీడలో ఉంటుంది. ఇవన్నీ కలిసే ఉంటాయి. ద హ్యూమన్స్.. జీవరాశులు.. దట్ ఈజ్ ద రిచ్‌నెస్ ఆఫ్ డైవర్సిటీ. సరే మనిషి ఎక్కడ అర్థం చేసుకోవడం లేదంటే.. మనిషికి ఇది ఎలా తోడునీడ అయ్యింది? ప్రకృతిని మనిషి సుసంపన్నం చేస్తున్నాడా? సింపుల్.. జస్ట్ గో బ్యాక్ టు హిస్టరీ అండ్ సీ..

మనకు సిల్క్ రూట్ ఉంది. ఆ రూట్‌పై వ్యాపారం చేసేవాళ్లం. యంగ్‌స్టర్స్ మన హిస్టరీ చదివితే.. ఒక పదిహైదు దేశాలు, ఖండాలతో వ్యాపారం. పర్వతశ్రేణులుండొచ్చు.. డెజర్ట్స్ ఉండొచ్చు.. సముద్రమార్గం కూడా ఉండొచ్చు.. ఆ జర్నీలో వేరే వేరే భాషలు.. వేరే వేరే మనుషులు.. వేరే వేరే వస్తువులు. ఈ జర్నీలో పొదిగిన ఈ వికాసం ఉంది కదా.. వుయ్ షేర్డ్ ద నాలెడ్జ్. వుయ్ షేర్డ్ ద ఫుడ్.. మన భాషను, సాహిత్యాన్ని, ధర్మాన్ని, వివేకాన్నీ పంచుకున్నాం. ఎందుకంటే మనిషికి బేసికల్లీ కొత్తదానికి అడాప్ట్ అయ్యే అద్భుతమైన శక్తి ఉంది. ఎదగడానికి అవకాశం ఉంది. వీళు ఒకే భాష- ఒకే దేశం-ఒకే ధర్మం అంటారు కదా? వీళ్లకెలా అర్థమవ్వాలి. వీళ్లు పూజలో వాడే పట్టుచీర చైనా నుంచి వచ్చింది. మనవాళ్లు చైనాకు ప్రయాణం చేయకపోతే ఇంకా ఆకులు కట్టుకొని తిరిగేవాళ్లు వీరు. షుడెంట్ వుయ్ అండర్‌స్టాండ్.. దటీజ్ సో మచ్ టు లర్న్. ఎన్నో ధర్మాలు వచ్చాయి. ఆ ధర్మంలో ఉన్న గొప్పతనం మనం నేర్చుకోగలిగాం. మన ధర్మంలో ఉన్న దౌర్భాగ్యాన్ని మనం మార్చుకోగలిగాం. బికాజ్ ఆఫ్ ద ఎక్స్‌పోజర్. ఒక దిగంతాన్నే చూసుకుంటూ బతుకలేం మనం. ఆ దిగంతాన్ని చేరుకున్నాక తర్వాత ఇంకో దిగంతం వస్తుంది. ఎన్ని దిగంతాలు చూస్తామో అంత సుసంపన్నమవుతాం కదా మనం. మనందరం కలిసి ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకొని బతుకాలి కదా? భోజనం చూడండి. బిర్యానీలో ఉన్న వైవిధ్యత ఎంత గొప్పది. ఎక్కడినుంచి వచ్చాయి మసాలాలు.. ఎక్కడినుంచి వచ్చింది ఉల్లిపాయ.. ఏ ప్రాంతం నుంచి తెచ్చాం రైస్. అవన్నీ కలిపి ఒక వంట చేస్తే ఆ ఘుమ ఘుమ ఊరిస్తుంది.. అక్కడ వైవిధ్యం కావాలి మనకు. భారతదేశంలో చేపల కూరనే చూడండి. అరేబీయన్ సీ, బే ఆఫ్ బెంగాల్, ఇండియన్ ఓషియన్.. మూడువైపులా సముద్రమున్న దేశం మనది. మనలోనే చేపలు ఎలా వం దుకుంటామని చూస్తే గుజరాత్ టేస్ట్ వేరు. గోవా టేస్ట్ వేరు. మహారాష్ట్ర టేస్ట్ వేరు, మంగళూరు టేస్ట్ వేరు.. కేరళ టేస్ట్ వేరు, తమిళనాడు టేస్ట్ వేరు, ఆంధ్రా టేస్ట్ వేరే. వెస్ట్ బెంగాల్ టేస్ట్ వేరే. వీటిని చూసి సంబురపడుతూ బతుకుతు న్నాం కదా? ఈ అద్భుతమైన, సంభ్రమ వికాసాన్ని, సుసంపన్నతను ఎందుకు కట్టి పడేస్తున్నారంటే..?ఈ దొంగలున్నారు కదా? వాళ్ల అజెండా ఉంది కదా? వాళ్లు దేన్ని వాడుకుంటున్నారంటే%ౌ% జెనోఫోబియా అనే ఒక వ్యాధి ఉంది. జెనోఫోబియా.. ఎక్స్‌తో స్టార్టవుతుంది, చదువండి యంగ్ స్టర్స్. మౌలికంగా మన ఊరికి కొత్తవాడు వస్తే.. చిన్న అనుమానం ఉంటుంది కదా.. ఒప్పుకోం. మనకన్న ఇంకో భాష మాట్లాడితే.. మన కన్న డిఫరెంట్‌గా ఏదన్న భోజనం చేస్తుంటే.. మనకన్న డిఫరెంట్‌గా స్కిన్ కలర్ ఉంటే.. అనుమానంగా చూస్తాం. సంశయిస్తాం. కొంచెం భయం ఉంటుం ది. ఇంకేదో%ౌ% దీన్ని వాడుకుంటారు వీళ్లు. ఓల్డ్ ట్రిక్ ఇది. బ్రిటీషోడు చేసిందదే కదా? డివైడ్ అండ్ రూల్. కలిసి ఉండకూడదు, చదువుండకూడదు. ఇన్‌స్టింక్ట్‌ను వాడుకుంటారు కదా? ఈ ఇన్‌స్టింక్ట్ వల్ల మనం బ్రెయిన్ వాష్ అవుతాం.



సామాన్యులు జ్ఞానం ఇవ్వకూడదు, ఇన్ఫర్మేషన్ ఇవ్వకూడదు. వాళ్ల మనో వికాసానికి కావాల్సిన ఏ పని కూడా చేయకూడదు. అలాగే పెట్టాలి వాళ్లని. ఇది తరతరాలుగా జరుగుతుంది. హిట్లర్ చేసిందదే. మన కులమే గొప్పది. మొదటి ప్రపంచ యుద్ధం అదే.. రెండవ ప్రపంచ యుద్ధం అదే. వీళ్లు మళ్లీ మళ్లీ అదే చేస్తారు. ఇవ్వాళ మన మహాప్రభు ఉన్నాడు కదా. ఆయన దాకా చెప్తున్నాన్నేను. వీళ్లు మళ్లీ మళ్లీ ఈ జెనోఫోబియాను వాడుతూనే ఉంటారు. ప్రొఫెసర్ గణేష్.. ఆయనతో మాట్లాడుతుంటే.. ప్రకాశ్ చూడు.. మొదటి ప్రపంచ యుద్ధం, రెండవ ప్రపంచ యుద్ధం ఆ తర్వాత మూడవ ప్రపంచ యుద్ధం లేదు. బట్ కోల్డ్ వార్ వచ్చింది.. అమెరికా-రష్యా. ప్రపంచం మొత్తం మీరు ఎవ్వరిసైడ్ ఉన్నారో చెప్పాలి. కోల్డ్ వార్ స్టార్ట్ అవుతుంది. అది బోర్ కొట్టిందా? కమ్యూనల్ వార్. క్రిస్టియన్, ముస్లిం, హిందూ, జైన్.. ఇలా%ౌ% ఇప్పుడు కొత్త వార్ స్టార్టయింది. ఇప్పుడు మనం మేల్కోకపోతే. ఇంకో పది సంవత్సరాలు మళ్లీ మనం ఇలాగే ఉండిపోతాం. ఇట్ ఈజ్ కాల్డ్ టారిఫ్ వార్. ఈ దొంగలే చేసేది. ఎలాగైనా ఏదో ఒక వార్ రావాలి. చిచ్చుపెట్టాలి. మనుషులు కలిసి ఉండకూడదు. విశ్వమానవుడు అవ్వకూడదు. అందుకే వీళ్లకు డెమోక్రసీ వద్దు. ప్రపంచాన్ని ఈ వైషమ్యాల సుడిలో దించుతారు. ప్రజాస్వామ్యం వద్దు వీళ్లకు. ఒక నెరేటివ్ బిల్డ్ చేస్తారు. వాళ్లేం చేస్తారంటే.. మీకు ఒక అజెండా ఇస్తరు. మీ ధర్మం డేంజర్‌లో ఉంది అని. మీ భాష డేంజర్‌లో ఉంది అని. మీ కులం డేంజర్‌లో ఉంది అని. మీకేం అర్థం కావట్లేదు. సో మాకు కాంట్రాక్టు ఇవ్వండి, మేం చూసుకుంటాం. ఎంత సింపుల్.. సింపుల్ టెక్నిక్. అంటే కాంట్రాక్టు. మీరేం ఆలోచించకూడదింక. ఒక వైల్డ్ లైఫ్ సైంటిస్ట్ చెప్పాడు. ఎక్కన్నుంచో ఒక డక్ ఓ ప్రాంతానికి వచ్చి ఇక్కడ రెగ్యులర్‌గా ఒక చిన్న చెట్టు మీద తన ఎగ్స్ పెడుతుంది. అందులోంచి ఒక పిల్ల వన్ మంత్ తర్వాత బయటికి వచ్చి కిందకి దూకితే నేరుగా నీళ్లలో పడుతుంది. కానీ ఇప్పుడు నీళ్లు లేవు. పాపం ఆ డక్‌కు ఈ గవర్నమెంట్ దగ్గర డబ్బు లేదనే విషయం తెలియదు. వైవిధ్యతను అర్థం చేసుకుంటే.. రైతు గురించి, మనం ఎన్నుకొనే నాయకుల గురించి.. వాళ్లెందుకు హామీలిచ్చారో దాకా, గవర్నమెంట్‌లో డబ్బు లేని పరిస్థితి ఎందుకు వచ్చిందో.. దాని గురించి, పక్షుల గురించి, రైతుల గురించి కూడా అర్థం చేసుకుంటాం, మనకి ఆ సెన్సిటివిటీ ఉంటే.

మొన్న మళ్లీ ఆ బండీపూర్‌లో ఓ ఐదు నిమిషాలు ఆగి, ఒక చెరువు పక్కన కూర్చున్నాం. అక్కడ ఒక కప్ప క్వాక్ క్వాక్ అనింది. అది ఎందుకు అరుస్తున్నది అని ఆయననడిగా.. ప్రకాశ్ నీకు వినిపిస్తుంది. ఇది వినపడనివారికి నేనెలా చెప్పాలి? అంటే అది ఈ టైంలో తన గర్ల్‌ఫ్రెండ్‌ను పిలుస్తుంది. మీరు ఆ మధ్యలో రోడ్డేసి వా.. వా.. అంటే రెండు కప్పలు మాట్లాడుకోవడానికి అడ్డుగా ఉన్నార్రా మీ మనుషులు. ప్రకృతి గురించి, ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవటం గురించి మనకు ఇలాంటి సున్నితత్వం లేకుంటే ఎలా? సో ఈ వైషమ్యాలు కానీ, ఈ పాలిటిక్స్‌ను కానీ ఇవన్నింటినీ మనం అర్థం చేసుకోవాలంటే మనం ఫస్టు సెన్సిటివ్ అవ్వాలి. మనకు ఎడ్యుకేషన్ కావాలి. వచ్చే తరాలకు, యంగ్‌స్టర్స్‌కు, మన పిల్లలకు.. వై ఈజ్ డైవర్సిటీ సో ఇంపార్టెంట్ అనేది తెలుసుకోవాలి. యూనిటీ ఇన్ డైవర్‌సిటీ అని మనం అంటున్నాం. వాళ్లు యూనిఫామిటీ ఇన్ డైవర్సిటీ అంటున్నారు. అందరికీ ఒకే చెడ్డి వేసేస్తే, ఒకే భాషలో మాట్లాడాలని చెప్పేస్తే యూనిఫామిటీ అనుకుంటున్నారు. అది కాదు. ఒక కప్ప గురించి ఎందుకు ఆలోచించాలంటే ఈ యావత్ ప్రపంచంలో, మానవ వికాసంలో, ఈ నేచర్‌లో ఒక కప్ప మనుగడకు ఎంత ప్రాముఖ్యత ఉందో.. అంతే ప్రాముఖ్యత మనిషికి కూడా ఉంది. ఆల్ ఆర్ ఈక్వల్. మైనారిటీ, మెజారిటీ అనేది లేదు. కానీ వీళ్లకు మెజారిటీ కావాలి. నెమలి కాదు. నేషనల్ యానిమల్ ఆవు కావాలి, టైగర్ కాదు.

# పుస్తకాలు చూసి సర్జరీలు చేయవద్దు

**పూర్తి అనుభవం వచ్చాకే చేయాలి**

**లేకపోతే పేషంట్లకు ఇన్ఫెక్షన్లు, ఇతరత్రా సమస్యలు**

**ఇతర ఆపరేషన్లకు సౌందర్య శస్త్రచికిత్సలకు తేడా ఉంది**

**అందాన్ని మెరుగుపర్చాలేగానీ చెడగొట్టొద్దు**

**ప్లాస్టిక్ సర్జన్లకు డాక్టర్ సంజయ్ పరాశర్ పిలుపు**



పుస్తకాలు చూసి శస్త్రచికిత్సలు చేయవద్దని, పూర్తిస్థాయిలో అనుభవం వచ్చిన తర్వాతే చేయాలని ప్లాస్టిక్ సర్జన్లకు దుబాయికి చెందిన సీనియర్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సంజయ్ పరాశర్ పిలుపునిచ్చారు. 'మిగిలిన విభాగాలలో చేసే చికిత్సలు వేరు. ప్లాస్టిక్ సర్జన్లు, డెర్మటాలజిస్టులు చేసే చికిత్సలు వేరు. కాస్త అందంగా కనపడాలని, ఉన్న లోపాన్ని సరిచేయించుకోవాలని వచ్చేవాళ్లకు మనం పూర్తి సంతృప్తి ఇవ్వగలగాలి. అంతేతప్ప ఉన్నదాన్ని మరింత చెడగొడితే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. చికిత్స తర్వాత ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అవి రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా లైపోసక్షన్, కాస్మెటిక్ శస్త్రచికిత్సలు, ముక్కు, గడ్డం, బుగ్గలు వంటివి సరిచేయించుకునే చికిత్సలు, హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటివి చాలా సున్నితమైనవి. వీటి విషయంలో రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి' అని సూచించారు. హైటెక్ సిటీలోని టీ-హబ్ వేదికగా రెండురోజుల పాటు జరిగే 'సేఫ్ ప్లాస్ట్-2025 సదస్సు' శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ పరాశర్ ప్రసంగించారు. ప్లాస్టిక్, ఈస్థటిక్ సర్జరీలు చాలా సంక్లిష్టమైనవని, నూటికి నూరుశాతం కృషిచేసినా కూడా కొన్ని సందర్భాల్లో అనుకోని అవాంతరాలు ఎదురవుతాయన్నారు. సమగ్రమైన అనుభవం ఉంటేనే వాటిని అధిగమించగలమని, కేవలం పుస్తకజ్ఞానంతో సాధ్యం కాదని హితవు పలికారు. డాక్టర్ గురుకర్ణ వేముల మాట్లాడుతూ.. ఈ చికిత్సలు చేయించుకోవడానికి ముందు సరైన వైద్యులు, ఆస్పత్రుల గురించి పేషంట్లు సమాచారం సేకరించి ఆ తర్వాతే నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లాంటివాటిలో నమోదయ్యారా అన్నది సరిచూసుకోవాలని సూచించారు. తగిన శిక్షణ లేని వాళ్లు చికిత్సలు చేయడం వల్ల పలురకాల సమస్యలు వస్తున్నాయన్నారు. సౌందర్య శస్త్రచికిత్సల గురించి మనదేశంలో వైద్యులకు ఇంకా శిక్షణ మెరుగుపడాలని, శిక్షణ కార్యక్రమాలు పెంచాలని సూచించారు. ప్లాస్టిక్ సర్జరీ చేసేటప్పుడు అనుక్షణం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# టారిఫ్‌ల టెన్షన్ వేళ.. వచ్చేనెల ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ..!



బ్యూరో, తెలంగాణ అగ్రరాజ్యం అమెరికా అధిక టారిఫ్‌ల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల యూఎస్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలిసింది. ఈ పర్యటన సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇరుదేశాల మధ్య నెలకొన్న వాణిజ్య సమస్యల పరిష్కారానికి ట్రంప్-మోదీ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నాయి. అంతేకాదు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సహా పలువురు విదేశీ నేతలతో ప్రధాని ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ఐక్యరాజ్యసమితి 80వ జనరల్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. హై లెవల్ డిబేట్ మాత్రం సెప్టెంబర్ 23 నుంచి 29 వరకు జరగనున్నది. చర్చలో పాల్గొనే వక్తల జాబితాను తాజాగా యూఎన్ రిలీజ్ చేసింది. ఆ లిస్ట్‌లో భారత ప్రధాని మోదీ పేరు ఉంది. దీంతో ఆయన యూఎస్ పర్యటనకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలుత బ్రెజిల్ చర్చను ప్రారంభిస్తుంది. ఆ తర్వాత అమెరికా మాట్లాడుతుంది. సెప్టెంబర్ 23వ తేదీన యూఎన్జీఏ పోడియం నుంచి డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నేతలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సెప్టెంబర్ 26వ తేదీన ప్రధాని మోదీ ప్రసంగం ఉంటుందని ఆ జాబితాలో ఉంది. అదే రోజున ఇజ్రాయిల్, చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నేతలు కూడా ప్రసంగిస్తారు.

# టీ, కాఫీలు తాగేటప్పుడు వీటిని తింటున్నారా..? అయితే జాగ్రత్త..!



చాలా మంది టీ లేదా కాఫీ తాగేటప్పుడు లేదా తాగడానికి ముందు పలు రకాల స్నాక్స్ తింటుంటారు. వాటిల్లో రస్క్ కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో ఇది చాలా పాపులర్ అయింది. ఇంట్లో లేదా బయట ఎక్కడ టీ, కాఫీ తాగినా స్నాక్స్ లాగా రస్క్‌లను తింటున్నారు. అయితే వాస్తవంగా చెప్పాలంటే ఇవి ఆరోగ్యానికి అసలు ఏమాత్రం మంచివి కావని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రస్క్‌లను తినడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుందని అంటున్నారు. వీటిని మైదా పిండి, చక్కెర, నూనె, ఈస్ట్, కోడిగుడ్లు, పాల పొడి వంటివి ఉపయోగించి తయారు చేస్తారు. అయితే రస్క్‌లు వాటిని తయారు చేసే విధానం వల్ల వాటిలో వాడే పదార్థాల్లో ఉండే పోషకాలను పూర్తిగా కోల్పోతాయి. ఈ క్రమంలో అలాంటి రస్క్‌లను తింటే తీవ్రమైన నష్టాలు ఉంటాయి.

### బరువు పెరుగుతారు..

రస్క్‌లలో మైదా అధికంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదు. మైదాలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ అసలు ఏమాత్రం ఉండవు. అందువల్ల మైదాతో తయారు చేసే రస్క్‌లను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది అసలు ఏమాత్రం మంచిది కాదు. డయాబెటిస్ లేని వారికి కూడా రస్క్‌లను తరచూ తింటే డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కనుక వీటిని తినడం మానుకోవాలి. రస్క్‌లలో అధిక మొత్తంలో చక్కెర, హైడ్రోజినేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి హాని చేస్తాయి. అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో బీపీ అధికమవుతుంది. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు పెరుగుతాయి. రస్క్‌లలో ఫైబర్ అసలే ఉండదు. ఇది జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను కలగజేస్తుంది. రస్క్‌లలో ప్రోటీన్లు కూడా ఉండవు కనుక వీటిని తింటే రోజు మొత్తంలో ఇతర సమయాల్లో ఆకలి ఎక్కువ అవుతుంది. దీంతో ఆహారం అధికంగా తింటారు. ఇది బరువు పెంచేలా చేస్తుంది. కనుక రస్క్‌లకు దూరంగా ఉంటే మంచిది.

### షుగర్ వస్తుంది..

రస్క్‌లను తరచూ తినే వారికి షుగర్ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఆ లెవల్స్‌ను తగ్గించేందుకు క్లోమగ్రంథి అధికంగా ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేస్తూ ఎక్కువగా పనిచేయాల్సి వస్తుంది. దీర్ఘకాలంలో ఇలాగే జరిగితే క్లోమ గ్రంథి ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కోల్పోతుంది. దీంతో షుగర్ లెవల్స్ అధికంగా పెరిగిపోయి డయాబెటిస్ వస్తుంది. అలాగే రక్తంలో ఇన్సులిన్ లెవల్స్ మరీ అధికంగా ఉంటే ఆహారం కొవ్వుగా మారుతుంది. దీన్ని శరీరం నిల్వ చేసుకుంటుంది. దీని వల్ల దీర్ఘకాలంలో ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇన్సులిన్ ఉత్పత్తి సరిగ్గానే ఉన్నా కొవ్వు కారణంగా శరీరం దాన్ని సరిగ్గా వినియోగించుకోలేదు. దీంతో షుగర్ లెవల్స్ అంతకంతకూ పెరిగిపోతాయి. చివరకు డయాబెటిస్‌కు దారి తీస్తుంది. రస్క్‌లను తినడం వల్ల ఈ ప్రమాదం పెరుగుతుంది కనుక వీటిని తినడం మానేస్తే మంచిది.

### జీర్ణ సమస్యలు వస్తాయి..

రస్క్‌లలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. పిండి పదార్థాలు, చక్కెర. కొవ్వులు అధికంగా ఉంటాయి. కనుక తరచూ వీటిని తింటే శరీరంలో చేరే క్యాలరీలు పెరిగిపోతాయి. కొవ్వు అధికంగా పేరుకుపోతుంది. దీని వల్ల బరువు పెరుగుతారు. రస్క్‌లలో ఫైబర్ ఉండని కారణంగా అవి సులభంగా జీర్ణం కావు. దీని వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కొందరికి పొట్టలో తరచూ విపరీతమైన అసౌకర్యం ఏర్పడుతుంది. రస్క్‌లను తింటే దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం సైతం పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. రస్క్‌లను తినడం వల్ల పోషకాహార లోపం సంభవించే అవకాశాలు కూడా ఉంటాయని చెబుతున్నారు. కనుక వీటిని తినడం పూర్తిగా మానేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి.

## భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్..
## దేశంలోనే తొలిఆటోమేటెడ్ పార్కింగ్ రెడీ..!



భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు ఫుల్‌స్టాప్ పడ్డట్లే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు ఫుల్‌స్టాప్ పడ్డట్లే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం. హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది. మహానగర వాసులను వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తుల్లో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం.. మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మాణం జరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు మెట్రో ఎండీ రెడ్డి వివరించారు. ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

## ప్రకటనల కేసులో పతంజలికి
## సుప్రీంకోర్టులో పెద్ద ఊరట.. పిటిషన్ కొట్టివేత..!




పతంజలిపై దాఖలు చేసిన పిటిషన్ కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద ఔషధాలను తయారు చేసే కంపెనీలు ప్రకటనలు ఇచ్చే ముందు రాష్ట్రాల నుండి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. గతంలో, కేంద్ర ప్రభుత్వం ఈ నియమాన్ని తొలగించింది. ఆ తర్వాత ఒక పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు దానిపై స్టే విధించింది. ఈ నేపథ్యంలోనే తాజా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును కొట్టివేసింది. సాంప్రదాయ వైద్యాన్ని తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన కేసు విచారణను ముగించి. సుప్రీంకోర్టులో పతంజలికి ఊరట లభించింది. ప్రకటనలకు ముందస్తు అనుమతి అవసరమని గతంలో ఇచ్చిన స్టేను కూడా ఇది తొలగించింది. సాంప్రదాయ వైద్యానికి సంబంధించిన తప్పుదారి పట్టించే ప్రకటనలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫిర్యాదు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆధునిక వైద్యాన్ని అవమానించే, నిరాధారమైన ఆరోగ్య వాదనలు చేసే ప్రకటనలను పేర్కొన్న పతంజలి ఆయుర్వేదపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాఖలైన పిటిషన్‌తో ఈ కేసు ప్రారంభమైంది. కోర్టు ఒకసారి అటువంటి ప్రకటనలపై తాత్కాలిక నిషేధం విధించింది. పతంజలి ప్రమోటర్లు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణపై ధిక్కార చర్యలను ప్రారంభించింది. నిజానికి, జూలై 1, 2024న, ఆయుష్ మంత్రిత్వ శాఖ (ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ మరియు హోమియోపతి) 1945 డ్రగ్స్, కాస్మెటిక్స్ నియమాలకు సంబంధించిన నియమాన్ని మార్చింది. ఈ మార్పుకు ముందు, కంపెనీలు ఆయుర్వేద, సిద్ధ లేదా యునాని మందులను ప్రకటించే ముందు రాష్ట్ర లైసెన్సింగ్ అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉండేది. తద్వారా తప్పుడు లేదా అతిశయోక్తి వాదనలను నిరోధించవచ్చు. కానీ మార్పు తర్వాత, ఇది ఇకపై అవసరం లేదు. అయితే ఆమోదం అవసరాన్ని సమర్థిస్తూ, ఆగస్టు 2024లో సుప్రీంకోర్టు బెంచ్ ఈ నిబంధన తొలగింపును తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే, సోమవారం(ఆగస్టు 11), న్యాయమూర్తులు బివి నాగరత్న, కెవి విశ్వనాథన్ ధర్మాసనం ఆ ఉత్తర్వును రద్దు చేసింది. కేంద్రం చట్టబద్ధంగా తొలగించిన తర్వాత కోర్టు ఒక నియమాన్ని తిరిగి స్థాపించలేమని జస్టిస్ నాగరత్న అన్నారు. ఒక నియమాన్ని ఆమోదించిన తర్వాత దానిని అమలు చేయడానికి లేదా దానిపై చట్టం చేయడానికి న్యాయవ్యవస్థకు హక్కు లేదని అభిప్రాయపడ్డారు. ఈ నియమాన్ని తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్న న్యాయవాదులు తప్పుదారి పట్టించే వాదనలు రోగులకు హాని కలిగిస్తాయని వాదించారు. గతంలో, బాబా రాందేవ్ మరియు ఆచార్య బాలకృష్ణలకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, పతంజలి, పతంజలి యజమానులపై నియంత్రణ అధికారుల చర్య తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల కోర్టు కొన్ని సూచనలు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదపై కోర్టు ధిక్కార చర్యలను ప్రారంభించింది. తరువాత దానిని నిలిపివేసింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ నిబంధన తొలగింపును సమర్థిస్తూ, ఇప్పటికే ఒక చట్టబద్ధమైన వ్యవస్థ అమలులో ఉందని సామాన్యుల తెలివితేటలను మనం అనుమానించకూడదని అన్నారు. ఆయుష్ ఉత్పత్తుల తయారీని అనుమతిస్తూనే ప్రకటనలను నిషేధించడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి అవుతుందని ఆయన అన్నారు. పిటిషన్‌లో కోరిన అన్ని ప్రాథమిక ఉపశమనాలు పూర్తయ్యాయని, ఈ విషయం పరిష్కరించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. అలాగే, నిబంధన 170 తొలగింపును సవాలు చేస్తూ పార్టీలు హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతించింది.

## 28 కి.మీ మైలేజ్.. ధర రూ. 6 లక్షలు.. కానీ ఈ కారును
## 1000 మంది కూడా కొనలేదు.. ఎందుకో తెలుసా?



ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రెండు కార్లు విశాలమైనవి. ఓ సెడాన్ కంటే ఎక్కువ స్థలం, లగ్జరీని అందిస్తాయి. అందుకే చాలా మంది వాటిని కొనడానికి ఇష్టపడతారు. భారతదేశంలో సెడాన్ అమ్మకాలు తగ్గుతున్నప్పటికీ, డిజైర్ ఇప్పటికీ బాగా అమ్ముడవుతోంది.. టాటా మోటార్స్ సెడాన్ విభాగంలో టిగోర్ అనే కారును విక్రయిస్తోంది. భారతదేశం అంతటా సెడాన్ కార్లు ప్రజాదరణ కోల్పోతున్నాయి. దీని కారణంగా అమ్మకాలు తగ్గుతున్నాయి. ఈ కారు అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ కారు అన్ని విధాలుగా గొప్ప కారు అయినప్పటికీ దాని అమ్మకాలు తగ్గాయి. గత ఏడాది జూలైలో టాటా టిగోర్ కేవలం 968 కార్లను మాత్రమే విక్రయించింది. గత ఏడాది జూలైలో అమ్ముడైన 1495 కార్లతో ఇది సమానం. ప్రస్తుతం అమ్మకాలు 35 శాతం తగ్గాయి. టాటా తగ్గాయి. టాటా టిగోర్‌లో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పుష్ స్టార్ట్/స్టాప్ బటన్, మల్టీ-ఫంక్షన్ స్టీరింగ్ వీల్, రియర్ పార్కింగ్ కెమెరా, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, తో కూడిన రియర్ పార్కింగ్ సెన్సార్లు, అధిక-బలం కలిగిన బాడీ స్ట్రక్చర్, కాంపాక్ట్ డిజైన్, దాదాపు 419 లీటర్ల పెద్ద బూట్ కెపాసిటీ ఉన్నాయి. ఈ కారులో 1.2 లీటర్ 3-సిలిండర్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది 86 పవర్, 113 టార్క్ ఉత్పత్తి చేసేలా రూపొందించారు. ఈ గేర్ 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటెడ్ గేర్‌బాక్స్ సెటప్‌తో వస్తుంది. ఈ కారులో ఆప్షన్ కూడా ఉంది. ఈ కారు సీఎన్‌జీ వేరియంట్ అధిక మైలేజీని ఇచ్చేలా రూపొందించారు. ఈ కారు పెట్రోల్ ఆటోమేటిక్ వేరియంట్ 19.28 మైలేజీని అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్ 20.3 మైలేజీని అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్ 26.49 మైలేజీని అందిస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 28.06 మైలేజీని అందిస్తుంది. ఇది అద్భుతమైన మైలేజీని ఇచ్చే కార్లలో ఒకటి. ఈ కారు ధర రూ.6 లక్షల నుండి రూ.8.50 లక్షల మధ్య ఉంటుంది. ఈ కారు అమ్మకాలు తగ్గడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ప్రజల ఆ వైపు మొగ్గు చూపడంతో సెడాన్ కార్ల అమ్మకాలు తగ్గడం ఒక ముఖ్యమైన కారణం. ఓ ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రెండు కార్లు విశాలమైనవి. ఓ సెడాన్ కంటే ఎక్కువ స్థలం, లగ్జరీని అందిస్తాయి. అందుకే చాలా మంది వాటిని కొనడానికి ఇష్టపడతారు. భారతదేశంలో సెడాన్ అమ్మకాలు తగ్గుతున్నప్పటికీ, డిజైర్ ఇప్పటికీ బాగా అమ్ముడవుతోంది. ఈ కారు చాలా కాలంగా అప్‌డేట్ చేయకపోవడం కూడా ఈ కారు అమ్మకాలు తగ్గడానికి ఒక ప్రధాన కారణం. టాటా ఈ కారును అప్‌డేట్ చేస్తే అమ్మకాలు ఖచ్చితంగా పెరుగుతాయి.

## ఇకపై అది తప్పనిసరి.. ఈపీఎఫ్‌వో కీలక మార్పు.. ఉద్యోగులకు చిక్కులు..?

ఈపీఎఫ్‌వో పలు కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. యూఏఎన్ క్రియేట్ చేయడంలో కొత్త విధానం తీసుకొచ్చింది. దీంతో ఉద్యోగులు పలు సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చు. కొత్త విధానం ఏంటి..?దాని వల్ల కలిగే ఇబ్బందులు ఏంటి..? అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. పీఎఫ్ అనేది ప్రైవేట్ ఎంప్లాయిస్ అందరికీ ఒక గోల్డ్ నిధి వంటిది. కష్టసమయాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. పీఎఫ్‌కు సంబంధించి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ..ప్రజలకు ఈజీగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఈపీఎఫ్‌వో కీలక మార్పు చేసింది. యూనివర్సల్ అకౌంట్ నంబర్ క్రియేట్ చేయడంలో సరికొత్త విధానం తీసుకొచ్చింది. ఆగస్టు 1 నుండి కొత్త యూఏఎన్ కోసం ఆధార్ కార్డుతో ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి అని ప్రకటించింది. ఈ కొత్త రూల్ ప్రకారం.. ఈ ప్రక్రియను ఉమాంగ్(%ఖహాంచీ+%) యాప్ ద్వారా మాత్రమే చేయాలి.




### కొత్త నిబంధనతో సమస్యలు

ఈ కొత్త రూల్ వల్ల చాలామంది ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా మొబైల్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయనివారు, స్మార్ట్‌ఫోన్ లేనివారు లేదా మంచి కెమెరా లేనివారు ఫేస్ అథెంటికేషన్‌లో సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. దీనివల్ల యూఏఎన్ సృష్టించే క్రియేట్ చేయడం నిలిచిపోయే అవకాశం ఉంది. యూఏఎన్ లేకపోతే పీఎఫ్ ఖాతా యాక్టివేట్ కాదు. దాంతో పీఎఫ్ విత్‌డ్రా, బ్యాలెన్స్ చెకింగ్ వంటివి చేసే వేయడ కష్టమవుతుంది. అయితే ఇప్పటికే యూఏఎన్ యాక్టివేట్ ఉన్నవారు అందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ నియమం కొత్త ఉద్యోగుల కోసం మాత్రమే వర్తిస్తుంది.

### ఎవరికి సమస్యలు..?

ఆధార్-మొబైల్ లింక్ లేనివారు: ఆధార్ కార్డుతో మొబైల్ నంబర్ లింక్ లేకపోవడం వల్ల ఫేస్ అథెంటికేషన్‌లో ఇబ్బందులు వస్తాయి. కెమెరా సరిగ్గా లేకపోతే: స్మార్ట్‌ఫోన్ కెమెరా నాణ్యత సరిగా లేకపోవడం వల్ల ఫేస్ స్కానింగ్ సరిగా జరగకపోవచ్చు. స్టాఫింగ్ కంపెనీలు: కాంట్రాక్టుపై ఉద్యోగులను నియమించే పెద్ద స్టాఫింగ్ కంపెనీలు ఈ ప్రక్రియతో ఎక్కువ ఇబ్బందులు పడవచ్చు.

### ఫేస్ స్కాన్ ఎందుకంటే..?

ఉమాంగ్ యాప్ అనేది కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఒక మొబైల్ యాప్. ఇందులో %ఱజూశీ%తో సహ అనేక ప్రభుత్వ సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. కొత్త ఉద్యోగులు ఈ యాప్ ద్వారా ఫేస్ స్కాన్ చేస్తే యూఏఎన్ నంబర్ పొందుతారు. ఫేస్ స్కాన్ ప్రవేశపెట్టడానికి గల ప్రధాన కారణం, ఒకే వ్యక్తి పేరుతో రెండు యూఏఎన్‌లు ఉండటం లేదా వేరొకరి ఆధార్ ద్వారా యూఏఎన్ పొందడం వంటి వాటిని నివారించడ. ఇది గుర్తింపును మరింత కచ్చితంగా ధృవీకరించడానికి, భద్రతను పెంచడానికి తీసుకొచ్చారు.

## సూపర్ ఆఫర్స్.. ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఫోన్లు సగం ధరకే.. వాటిపై బంపర్ డిస్కౌంట్స్..




ఫ్లిప్‌కార్ట్‌లో మరో సేల్ ప్రారంభమైంది. ఆగస్టు 17 వరకు ఈ సేల్ జరగనుంది. ఈ సేల్‌లో మీరు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లపై భారీ డిస్కౌంట్లను పొందుతారు. ఈ సేల్ సమయంలో మీరు 78 ఫ్రీడమ్ డీల్స్, జాక్‌పాట్ డీల్స్, ఇతర ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా పొందుతారు. ఫ్లిప్‌కార్ట్ మళ్లీ కొత్త సేల్ తీసుకొచ్చింది. ఆగస్టు 1 నుండి ఆగస్టు 8వరకు ఫ్రీడమ్ సేల్ నిర్వహించిన ఫ్లిప్ కార్ట్.. ఇపుడు మరో సేల్ ప్రారంభించడం గమనార్హం. ఇవాళ్టి నుంచి ఈ నెల 17వరకు ఇండిపెండెన్స్ సేల్ జరగనుంది. ఈ సేల్‌లో అనేక బ్రాండ్‌ల స్మార్ట్‌ఫోన్‌లపై గొప్ప డిస్కౌంట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆపిల్, శామ్‌సంగ్ ఫోన్‌లను సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. స్మార్ట్‌ఫోన్‌లతో పాటు విక్రయించే స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఇయర్‌బడ్‌లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఏసీలు, ఫ్రిజ్‌లు, స్మార్ట్‌వాచ్‌లపై డబ్బు ఆదా చేసుకోవడానికి గొప్ప అవకాశం ఉంటుంది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ సేల్‌లో 78 ఫ్రీడమ్ డీల్స్ అందిస్తున్నారు. అంతేకాకుండా సూపర్ కాయిన్‌ల ద్వారా కొనుగోలుపై అదనంగా 10 శాతం తగ్గింపు పొందవచ్చు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక పేజీని సిద్ధం చేసింది. ఈ సేల్ సమయంలో కస్టమర్లు 78 ఫ్రీడమ్ డీల్స్, ఎక్స్‌ఛేంజ్ అవర్ డీల్స్, జాక్‌పాట్ డీల్స్, బడ్జెట్ డీల్స్, బాస్టెట్ డీల్స్, రష్ అవర్స్ డీల్స్ వంటివి ఉంటాయి. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ కెనరా బ్యాంక్‌తో చేతులు కలిపింది. అంటే మీరు కెనరా బ్యాంక్ కార్డ్‌తో చెల్లిస్తే మీకు 10 శాతం తక్షణ డిస్కౌంట్ ప్రయోజనం లభిస్తుంది. బ్యాంక్ కార్డ్‌లతో పాటు మీరు ఎక్స్‌ఛేంజ్ డిస్కౌంట్‌లను కూడా పొందవచ్చు. ఇది మాత్రమే కాదు.. సేల్ సమయంలో కస్టమర్లు నో కాస్ట్ ఈఎంఐ ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

### సగం ధరకే ఆపిల్, శామ్‌సంగ్ ఫోన్లు

ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభమయ్యే ఈ సేల్‌లో.. పాత ఐఫోన్ మోడళ్లను దాదాపు సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. ఇందులో మీరు ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లపై 40 శాతం వరకు డిస్కౌంట్ అందుబాటులో ఉంది. అదే సమయంలో ఐఫోన్ 15, ఐఫోన్ 16లపై కూడా మంచి ఆఫర్లు నడుస్తున్నాయి. మీరు శామ్‌సంగ్ గెలాక్సీ 23, గెలాక్సీ 24 సిరీస్ నుండి ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లను సగం ధరకే ఇంటికి తీసుకురావచ్చు. అంతేకాకుండా ఈ ఏడాది విడుదలైన గెలాక్సీ 25 సిరీస్‌లోని అన్ని మోడళ్లపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి.

### ఈ ఫోన్‌లు చౌకగా..

ఒప్పో స్మార్ట్‌ఫోన్ ఏప్రిల్‌లో కస్టమర్ల కోసం రూ. 17,999కి లాంచ్ అయ్యా.. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. కస్టమర్లు మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్, ఐఫోన్ 16, శామ్‌సంగ్ గెలాక్సీ 24, శామ్‌సంగ్ గెలాక్సీ రియల్‌మీ , వివో నథింగ్ ఫోన్ 2 ప్రోలు బంపర్ డిస్కౌంట్‌లు ఉన్నాయి.

## నేపాల్‌లో అత్యంత ధనవంతుడు బినోద్ చౌదరి.. ఆసక్తికర విషయాలు




బినోద్ చౌదరి. నేపాల్‌లో అత్యంత సంపన్నుడు.. ఏకైక బిలియనీర్. వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. దక్షిణాసియా వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ 107.1 బిలియన్ డాలర్ల నికర విలువతో భారతదేశ సంపన్నుల్లో అగ్రస్థానంలో ఉండగా, గౌతమ్ అదానీ 78 బిలియన్ డాలర్ల సంపదతో రెండవ స్థానంలో ఉన్నారు. పొరుగున ఉన్న నేపాల్‌లో అత్యంత సంపన్నుడు ఎవరో తెలుసా.. బినోద్ చౌదరి. ఆయన నికర ఆస్తుల విలువ 2 బిలియన్ డాలర్లు, అంటే దాదాపు 16,700 కోట్లు. బినోద్ చౌదరి. నేపాల్‌లో అత్యంత సంపన్నుడు. ఏకైక బిలియనీర్. వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. ఆయన నేపాల్‌లోని అత్యంత ధనవంతుడు మాత్రమే కాదు, దక్షిణాసియా వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం 2024లో ఆయన సంపద సుమారు 2 బిలియన్ డాలర్లు (దాదాపు 16,700 కోట్ల రూపాయలు)గా అంచనా వేశారు. ఆయన స్థాపించిన చౌదరి గ్రూప్ (సిజి కార్ప్ గ్లోబల్) ద్వారా వై వై నూడుల్స్ వంటి అనేక బ్రాండ్‌లను ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. బినోద్ చౌదరి 1955 ఏప్రిల్ 14న ఖాట్మండులో మార్వాడీ కుటుంబంలో జన్మించారు. వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబంలో పెరిగారు. ఆయన తాత భూరామల్ దాస్ చౌదరి 19వ శతాబ్దంలో రాజస్థాన్‌లోని షేఖావతి నుండి నేపాల్‌కు వలస వెళ్లి, ఖాట్మండులో టెక్స్‌టైల్ వ్యాపారాన్ని ప్రారంభించారు. 1934లో నేపాల్-బీహార్ భూకంపం తర్వాత, భూరామల్ నేపాల్‌లో మొట్టమొదటి రిజిస్టర్డ్ దుస్తుల కంపెనీని స్థాపించారు. బినోద్ తండ్రి లుంకరన్ దాస్ చౌదరి, ఈ వ్యాపారాన్ని మరింత విస్తరించి, అంతర్జాతీయ వాణిజ్యం, నిర్మాణం, రిటైల్ రంగాల్లోకి అడుగుపెట్టారు. 1968లో లుంకరన్ స్థాపించిన అరుణ్ ఎంపోరియం నేపాల్‌లో అత్యంత విజయవంతమైన రిటైల్ స్టోర్‌గా నిలిచింది. 18 ఏళ్ల వయసులో బినోద్ చౌదరి చార్టర్డ్ అకౌంటెన్సీ చదవడానికి భారతదేశానికి రావాలనుకున్నారు. అయితే, ఆయన తండ్రికి గుండె జబ్బు రావడంతో, కుటుంబ వ్యాపార బాధ్యతలను స్వీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయం ఆయన జీవితాన్ని మార్చివేసింది. బినోద్ చౌదరి వ్యాపార జీవితంలో మొదటి స్వతంత్ర వెంచర్ 1973లో కాపర్ ఫ్లోర్ అనే డిస్కోటెక్ కంపెనీ. ఈ వ్యాపారం ఖాట్మండులో ధనవంతులు, ప్రముఖులను ఆకర్షించి భారీ విజయాన్ని సాధించింది. 1979లో, జపాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ నేషనల్ పానాసోనిక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు, ఇది ఆయన మొదటి అంతర్జాతీయ ఒప్పందం. 1984లో, బినోద్ చౌదరి థాయిలాండ్‌లో ఇన్‌స్టంట్ నూడుల్స్ బాగా ఆదరణ పొందడాన్ని గమనించి, నేపాల్‌లో వై వై నూడుల్స్‌ను ప్రవేశపెట్టారు. థాయ్ ప్రెసిడెంట్ ఫుడ్ ఫ్యాక్టరీతో సాంకేతిక సహకారంతో ప్రారంభించిన ఈ బ్రాండ్, నేపాల్‌లో కొత్త ఆహార విభాగాన్ని సృష్టించింది. వై వై నూడుల్స్ నేపాల్‌తో పాటు భారతదేశం, సెర్బియా, బంగ్లాదేశ్, కజకిస్తాన్ వంటి 35 దేశాల్లో బాగా పాపులర్ అయింది. బినోద్ చౌదరి నాయకత్వంలో, చౌదరి గ్రూప్ 16 వ్యాపార రంగాల్లో 200కు పైగా కంపెనీలతో 32 దేశాల్లో విస్తరించింది. ఈ గ్రూప్ హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్, బయోటెక్ వంటి రంగాల్లో పనిచేస్తుంది. సిజి హాస్పిటాలిటీ, భారతదేశంలోని తాజ్ హోటల్స్‌తో కలిసి 12 దేశాల్లో 134 హోటల్స్, రిసార్ట్‌లను నిర్వహిస్తోంది. 2025 నాటికి 200 హోటల్స్, 2030 నాటికి 650 హోటల్స్ లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగుతోంది.

## రోజూ రూ. 333 సేవ్ చేయండి..ఈ పోస్టాఫీస్ స్కీంతో రూ.17 లక్షలు పొందే ఛాన్స్..

మీరు రిస్క్ తక్కువగా ఉండి, స్థిరమైన రాబడిని ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే అలాంటి వారి కోసం పోస్టాఫీసులో ఓ స్కీమ్ అందుబాటులో ఉంది. మీరు రోజుకు రూ.100 నుంచి కూడా దీనిలో పొదుపు చేసుకోవచ్చు. మీరు తక్కువ రిస్క్‌తో మంచి రాబడి ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే, పోస్టాఫీస్ స్కీమ్స్ అందుకు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే వీటిలో ఎలాంటి రిస్క్ ఉండదు. మనం ఇన్వెస్ట్ చేసిన మొత్తం గ్యారంటీగా వడ్డీతోసహా తిరిగి వస్తుంది. అలాంటి వాటిలో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీం కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలకు సపోర్ట్ ఇస్తుంది. ఈ పథకంలో రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు రూ.17 లక్షల మొత్తాన్ని సృష్టించవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

### రూ.17 లక్షలు ఎలా సాధ్యం?

పోస్టాఫీస్ లో రోజుకు రూ.333 పొదుపు చేస్తే, నెలకు రూ.10,000 అవుతుంది (రూ.333 %ఞ% 30 రోజులు = రూ.9,990, దాదాపు రూ.10,000). ఈ మొత్తాన్ని 5 సంవత్సరాల పాటు %ఞ% స్కీంలో ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.6 లక్షలు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం ఈ పథకంపై 6.7% వార్షిక వడ్డీ లభిస్తుంది. ఇది త్రైమాసిక కాంపౌండింగ్‌తో లెక్కించబడుతుంది. ఈ వడ్డీ రేటు ప్రకారం, 5 సంవత్సరాల తర్వాత మీకు సుమారు రూ.1.13 లక్షల వడ్డీ లభిస్తుంది, అంటే మొత్తం రూ.7.13 లక్షలు లభిస్తాయి.

### ఎన్నేళ్ల పడుతుంది

ఇప్పుడు మీరు ఈ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే, మీ పెట్టుబడి రూ.12 లక్షలకు చేరుతుంది (రూ.10,000 %ఞ% 120 నెలలు). ఈ 10 సంవత్సరాల కాలంలో, కాంపౌండింగ్ వడ్డీ మీ మొత్తాన్ని రూ.17,08,546కు పెంచుతుంది. అంటే ఈసారి మీకు రూ.5.08 లక్షల వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు 10 సంవత్సరాల్లో రూ.17 లక్షల మొత్తాన్ని దక్కించుకోవచ్చు.

### కేవలం రూ.100తో ప్రారంభించండి




పోస్టాఫీస్ పథకం అందరికీ అందుబాటులో ఉండేలా రూపొందించబడింది. ఈ పథకంలో కనీసం రూ.100తో నెలవారీ డిపాజిట్ ప్రారంభించవచ్చు. ఇది ఒక నెలవారీ పొదుపు పథకం. దీనిలో మీరు ప్రతి నెలా స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఈ పథకం ప్రాథమిక మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు, కానీ మీరు దీనిని మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అంటే మొత్తం 10 సంవత్సరాల వరకు పెట్టుబడిని కొనసాగించవచ్చు. అన్ని వయసుల వారు ఈ పథకంలో ఇన్వెస్ట్ చేయవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethetelugudaily@gmail.com